సమగ్ర సమాచార పత్రిక

www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
శుక్రవారం, 04.09.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 305
పేజీలు: 08 వెల: రూ. 5


■ పట్టభద్రులైనా దినసరి కూలీల స్థాయిలోనే వేతనాలు
■ చాలీచాలని జీతాలతో ఏళ్లుగా అరిగోస

# పార్ట్‌టైం బతుకులు!

## అధిక పనిభారంతో సతమతం

■ రెగ్యులర్ ఉపాధ్యాయుల పనిభారం కూడా పార్ట్‌టైం టీచర్లపైనేనా?
■ సమాన పనికి సమాన వేతనం..
■ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్



**ముద్ర డెస్క్ :**
తెలంగాణ విద్యా వ్యవస్థలో గురుకుల విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గురుకులాల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. కలెక్టర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, క్రీడాకారులుగా దేశ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మాలావత్ పూర్ణ కూడా సాంఘిక సంక్షేమ గురుకులంలోనే విద్యాభ్యాసం చేయడం విశేషం. ఇంతటి ప్రాధాన్యం ఉన్న గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం ఉపాధ్యాయుల పరిస్థితి మాత్రం దయనీయంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**వేలాది మందికి 'పార్ట్‌టైం' పేరుతో ఫుల్‌టైం పని?**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పీజీటీ, టీజీటీ, జూనియర్ లెక్చరర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, లైబ్రేరియన్లుగా పలువురు పార్ట్‌టైం ప్రాతిపదికన పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు మాత్రం తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పీజీటీ, టీజీటీ స్థాయిలో పనిచేసే వారికి నెలకు రూ.18,200, జూనియర్ లెక్చరర్లకు రూ.23,000, వ్యాయామ ఉపాధ్యాయులకు రూ.14,000, లైబ్రేరియన్లకు రూ.14,500 వరకు వేతనాలు అందుతున్నాయని పార్ట్‌టైం ఉద్యోగులు చెబుతున్నారు. ఏళ్లుగా వేతనాలు పెరగకపోవడంతో పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని వాపోతున్నారు.

**జీతం గోరంత.. పని కొండంత!**
పార్ట్‌టైం ఉద్యోగం అంటే నిర్ణీత సమయం వరకు మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉండగా, అనేక గురుకులాల్లో తమతో పూర్తి స్థాయి ఉద్యోగుల మాదిరిగా పని చేయిస్తున్నారని పార్ట్‌టైం ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బోధనతో మిగతా 02లో

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

# ఆపేందుకు సిద్ధం

శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం చేస్తాం

■ యుద్ధంతో సమస్య పరిష్కారం కాదు.. చర్చలే మార్గం
■ ఉక్రెయిన్‌లో జైశంకర్ కీలక భేటీలు.. యుద్ధంపై చర్చలు

02



# రైతులకు గుడ్‌న్యూస్

రైతులకు రూ.375 కోట్ల సాయం

■ అమరావతికి భూసమీకరణ ఓకే
■ రూ.759 కోట్లతో అమరావతి సంగమం
■ వరద పనులకు రూ.6.25 కోట్లు
■ న్యాయ, వైద్య రంగాలకు ఊతం
■ ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

02



### సాగర్ నీళ్లపై

# సమరశంఖం

10 రోజుల డెడ్‌లైన్..



■ రైతు ధర్నాలో కేటీఆర్ ఫైర్
■ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు
■ సాగర్‌లో నీళ్లున్నా విడుదల చేయరా?
■ షెడ్యూల్ రాకపోతే పాదయాత్ర

03

### కేసీఆర్

# ఏం చేస్తారు?

కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్




■ గజ్వేల్‌లో ఉపఎన్నికలకు వెళతారా?
■ తెలంగాణలో పొలిటికల్ హీట్!
■ స్వీకరిస్తే కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షే!

02

### బీజేపీ

02

# పోరుబాట



# సురేఖ, చిన్నారెడ్డి ఔట్

■ అసమ్మతిపై ఉక్కుపాదం
■ కాంగ్రెస్ అధిష్టానం క్రమశిక్షణకు పెద్దపీట
■ పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలపై కఠిన సంకేతాలు
■ గద్వాల విజయలక్ష్మికి దక్కిన ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్
■ మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రి పదవి?

వరంగల్ జిల్లా లీడర్లకూ పదవి కట్టబెట్టే యోచన!

## పంతం నెగ్గించుకున్న రేవంత్



**ముద్ర డెస్క్ :**
తెలంగాణ కాంగ్రెస్ లో నెలకొన్న అంతర్గత సంక్షోభానికి అధిష్టానం గట్టి ఫుల్ స్టాప్ పెట్టింది. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డిపై ఒకేసారి వేటు వేస్తూ హైకమాండ్ కఠిన నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల వరుస సమావేశాల అనంతరం ఈ నిర్ణయం ఖరారైనట్లు సమాచారం. అదే సమయంలో సామాజిక సమీకరణాల దృష్ట్యా ఖాళీ అయిన మంత్రి పదవి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ పోస్టుల భర్తీపై కూడా హై కమాండ్ కసరత్తు ప్రారంభించడంతో తెలంగాణ కాంగ్రెస్లో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరలేచింది.
తెలంగాణ ప్రభుత్వం.. కాంగ్రెస్ లో సంచలనాలు నమోదు అవుతున్నాయి. కొద్ది రోజులుగా చర్చగా మారిన కొండా సురేఖ.. చిన్నారెడ్డి పైన వేటు పడింది. కొండా సురేఖ ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసారు. చిన్నారెడ్డిని పదవి నుంచి తప్పించారు. వీరి స్థానంలో నియామకాలు పూర్తి చేసారు. కొండా సురేఖ బీసీ కార్డు తెర పైకి తెచ్చిన వేళ.. చిన్నారెడ్డి పైనా వెంటనే వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొత్త నియామకాల పైనా పార్టీలో చర్చ మొదలైంది.
సీఎం రేవంత్ తాను అనుకున్నదే చేసారు. తన పైన కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలను సీఎం సీరియస్ గా తీసుకున్నారు. కొండా సురేఖ ఆ వ్యాఖ్యలను ఖండించకపోవటం పై ఆగ్రహం తో ఉన్నారు. దీంతో.. పలువురు ఎమ్మెల్యేలు రేవంత్ కు మద్దతుగా సురేఖ పైన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేసారు. కాగా.. తరువాత చేసుకున్న పరిణామాలతో కొండా సురేఖ మిగతా 02లో

### అవినీతి అభివృద్ధిపై అసెంబ్లీలో

# తేల్చుకుందాం

## కేటీఆర్, హరీష్‌రావుకు మంత్రి అడ్లూరి సవాల్

■ ఉనికి కాపాడుకోవడానికి బీఆర్ఎస్ ప్రయత్నం..
■ వెయ్యి రోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్ కొప్పుల ఈశ్వర్ కి పంపిస్తా..
■ ప్రోగ్రెస్ రిపోర్టులో తప్పులుంటే దేనికైనా సిద్ధం..
■ సంక్షేమ విద్యార్థులకు సకల సౌకర్యాలు..
■ వారంలో ఒకసారి ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేయాలి..

03



### అధిష్టానాన్ని రేవంత్

# బ్లాక్‌మెయిల్ చేశాడు

## సీఎం రేవంత్‌పై కొండా సురేఖ ఫైర్

■ 'రేవంత్ ఎప్పటికీ వైఎస్ఆర్ కాలేరు'
■ కొండా మురళి పదవిపై రేవంత్ మాట తప్పారు
■ నా ఉసురు తగులుతుంది అంటూ శాపనార్థాలు
■ కాంగ్రెస్ కు రాజీనామా చేయను
■ ఎమ్మెల్యేగానే కొనసాగుతా



**ముద్ర, హైదరాబాద్:**
మంత్రివర్గం నుంచి తనను బర్తరఫ్ చేయడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను పదవి నుంచి తొలగించే ఆలోచన కాంగ్రెస్ అధిష్టానానికి లేదని, సీఎం రేవంత్ రెడ్డే బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడి తనను బర్తరఫ్ చేయించారని ఆరోపించారు. నన్ను తప్పించకపోతే తానే వెళ్లిపోతానని రేవంత్ రెడ్డి అధిష్టానాన్ని బెదిరించారని టీడీపీ రక్తం ఉన్నవారు ఇలాగే ప్రవర్తిస్తారని హాట్ కామెంట్స్ చేశారు. కనీసం సమాచారం ఇవ్వకుండా, రాజీనామా చేయమని అడగకుండా, ఎలాంటి సంతకం లేని ఒక తెల్ల కాగితం ఆధారంగా నన్ను బర్తరఫ్ చేశారు. నాపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు. ఇది ఒక బీసీ మహిళను తీవ్రంగా అవమానించడమేనన్నారు. ఇవాళ ఓ న్యూస్ ఛానెల్‌తో మాట్లాడిన మిగతా 02లో

### బౌద్ధ సన్యాసిగా మారేందుకు

# కోట్ల కంపెనీ అమ్మకం!

■ 15 ఏళ్లుగా సన్యాసం కోసం ప్లాన్.. ఇప్పుడు సంచలన నిర్ణయం!
■ జ్ఞానోదయం కోసం రూ.47 కోట్ల వ్యాపారం త్యాగం!
■ ఐస్‌క్రీమ్ కంపెనీ అమ్మి.. బౌద్ధ సన్యాసిగా మారాలని నిర్ణయం!

సన్యాసం కోసం వ్యాపారానికి గుడ్‌బై!

04



# హైదరాబాద్ ప్రజలకు ఊరట

## అందుబాటులోకి సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి

■ దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులకు ఊరట
■ ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం

02



### ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శుక్రవారం 04.09.2026
www.mudranews.in | @mudranews



## రోజుకు ఒక ఆపిల్ మంచి అలవాటు.



ఇందులో పీచుపదార్థం, విభిన్న యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఉంటాయి. పీచు జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి సహాయపడుతుంది. తొక్కతో తింటే మరింత పీచు లభిస్తుంది.

# సురేఖ, చిన్నారెడ్డి ఔట్

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో పార్టీ పెద్దలతో చర్చలు చేశారు. ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ పైన సంచలన వ్యాఖ్యలు చేసారు. దీంతో, సురేఖ ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డిని పదవి నుంచి తప్పించారు. తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ పదవి నుంచి ఆయన్ను తప్పించారు.

**వారిని తప్పిస్తూనే కీలక నియామకాలు**

కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టారు. చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా నెరెళ్ల శారద ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖను బర్తరఫ్ చేయటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తిగా మారింది. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది.

## అధిష్టానాన్ని రేవంత్
# బ్లాక్ మెయిల్ చేశాడు



(మొదటి పేజీ తరువాయి)

ఆమె తన బర్తరఫ్ వెనుక కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల కుట్ర ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు.

**నా ఉసురు తగులుతుంది..**

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రిగా వచ్చిన మొదటి రోజు నుంచే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాపై పక్షపాతం చూపిస్తున్నారని ఆయన వియ్యంకుడు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి చెప్పినట్లే పొంగులేటి నడుచుకుంటున్నారని ఆరోపించారు. బసవరాజు సారయ్య, ఎర్రబెల్లి స్వర్ణతో పాటు జిల్లాలో నా వ్యతిరేక గ్రూప్ అంతా రఘురాంరెడ్డి శిష్యులేనని అన్నారు. నా కూతురు చేసిన వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయడం సరికాదని ఎవరి కుటుంబంలోనైనా ఒక్కొక్కరు ఒక్కో రాజకీయ అభిప్రాయంతో ఉంటాయన్నారు. డి.శ్రీనివాస్ కాంగ్రెస్ ఉన్నప్పుడు ఆయన కుమారుడు అర్వింద్ బీజేపీలో ఉన్నారని చెప్పారు. నా బిడ్డ పదేళ్లుగా టికెట్ కోసం ప్రయత్నిస్తుంటే కడియం శ్రీహరి తన కూతురిని ఎంపీగా చేసుకున్నారని ఆరోపించారు. నా కూతురు వ్యాఖ్యల సాకుతో నన్ను టార్గెట్ చేయడమే ఇక్కడ అసలు ప్లాన్ అని అన్నారు. నన్ను నిష్కారణంగా నిందించిన వారికి ఉసురు తగులుతుందని హెచ్చరించారు.

**'రేవంత్ ఎప్పటికీ వైఎస్ఆర్ కాలేడు'**

కేబినెట్ నుంచి తనను బర్తరఫ్ చేయడంపై కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. తాను ఎలాంటి తప్పు చేయకున్నా తనపై వేటు వేశారని, కనీసం వివరణ తీసుకునే అవకాశం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ఆయన పరిపాలనా శైలిపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనలో నాయకులకు, ప్రజలకు నిరంతరం ప్రాధాన్యం ఉండేదని కొండా సురేఖ గుర్తు చేశారు. ప్రజలతో, పార్టీ నేతలతో వైఎస్సార్ ఉన్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డికి అసలు కమ్యూనికేషన్ లేదని.. ఆయన నాయకులతో సరిగ్గా మమేకం కావడం లేదని విమర్శించారు. "నేను ఎలాంటి తప్పు చేయకున్నా నన్ను పదవి నుంచి బర్తరఫ్ చేశారు. ఉరిశిక్ష వేసే సమయంలో కూడా చివరి కోరిక ఏంటో అడుగుతారు. కానీ మంత్రివర్గం నుంచి నన్ను తీసేసే ముందు నా వివరణ కూడా తీసుకోకపోవడం అత్యంత బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టానానికి తనను పదవి నుంచి తొలగించే ఉద్దేశం ఎంతమాత్రం లేదని, కానీ హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేసి మరీ తనను పదవి నుంచి తొలగించేలా చేశారని ఆరోపించారు. తాను సీఎం గురించి ఎక్కడా ఏమీ అనలేదని స్పష్టం చేశారు.

**సీఎం మాట తప్పారు**

కొండా మురళి పదవిపై రేవంత్ మాట తప్పారని కొండా సురేఖ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో కొండా మురళీకి జిల్లా బాధ్యత ఇస్తా అన్నారు. 11 సీట్లు గెలిపించాం. ఆ తర్వాత అనేక సార్లు మురళి పదవి సంగతి ఏంటని సీఎంను అడిగితే MLA లు అంతా వ్యతిరేకంగా ఎమ్మెల్యేల సంతకాలు తీసుకుని రండి పదవి ఇస్తానన్నారని ఆరోపించారు. అదే తనకు కావాల్సిన వారికి మాత్రం పదవులు ఇచ్చుకున్నారని ఆరోపించారు.

**భవిష్యత్ కార్యాచరణపై..**

పార్టీ ఇచ్చిన షోకాజ్ నోటీసులకు స్పష్టమైన వివరణ ఇచ్చానని, అయినా వినకుండా తనను టార్గెట్ చేశారని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. నా వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావడం నాకు సంతోషమే అన్నారు. రెండున్నరేళ్లు నా శాఖకు, ప్రజలకు న్యాయం చేశా. కాంగ్రెస్‌లో ఉండాలా వద్దా అనే అంశంతో పాటు భవిష్యత్ రాజకీయ నిర్ణయాన్ని తన భర్త కొండా మురళితో కలిసి త్వరలోనే ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేగానే కొనసాగుతా..**

తానేమీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం లేదని కొండా సురేఖ తేల్చిచెప్పారు. ఇకపై శాసన సభ్యురాలిగా కొనసాగుతూ నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని ప్రకటించారు. వైఎస్సార్ కమ్యూనికేషన్ శైలిని ప్రస్తావిస్తూ సీఎంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

# కేసీఆర్ ఏం చేస్తారు?

ముద్ర, డెస్క్:

తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మధ్య మరోసారి మాటల యుద్ధం ఆసక్తిని రేపుతోంది. గజ్వేల్ ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేసి ఉపఎన్నికను ఎదుర్కోవాలంటూ రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ ఈ సవాల్‌ను స్వీకరిస్తే గజ్వేల్ ఉపఎన్నిక రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి చేరే అవకాశం ఉంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపఎన్నికలను రాజకీయ వ్యూహంగా మలుచుకున్న కేసీఆర్‌కు ఈ తరహా పోరు కొత్తేమీ కాదు. రాజీనామా చేసి తిరిగి ప్రజల్లోకి వెళ్లడం, సెంటిమెంట్‌ను ఉపయోగించుకోవడం ద్వారా పలు సందర్భాల్లో విజయాలు సాధించారు. దీంతో గజ్వేల్‌కు ఉపఎన్నిక వస్తే కేసీఆర్ మరోసారి అదే వ్యూహాన్ని అనుసరిస్తారా అన్న ఆసక్తి నెలకొంది.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, రైతు భరోసా, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు తదితర అంశాలను బీఆర్ఎస్ ప్రధానంగా ప్రస్తావించే అవకాశం ఉంది. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలుచుకుని ఎన్నికల బరిలోకి దిగితే కాంగ్రెస్‌కు గట్టి సవాల్ ఎదురయ్యే అవకాశం ఉంది. గజ్వేల్‌లో కేసీఆర్ విజయం సాధిస్తే అది బీఆర్ఎస్‌కు రాజకీయంగా భారీ ఊరటనివ్వడంతో పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతుంది.

**బీఆర్ఎస్‌కు పుంజుకునే అవకాశం**

గజ్వేల్ ఉపఎన్నిక జరిగితే తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఇటీవలి ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్రంలో బలపడుతున్న నేపథ్యంలో.. ఉపఎన్నిక పోటీ నేరుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరిగేలా పరిస్థితులు మారవచ్చు. కేసీఆర్ విజయం సాధిస్తే బీఆర్ఎస్ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం రావడంతో పాటు పార్టీ మళ్లీ పుంజుకునే అవకాశం ఉంటుంది.

**కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మక పోరు**

మరోవైపు అధికార కాంగ్రెస్ ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకునే పరిస్థితి ఉండదు. కేసీఆర్‌ను గజ్వేల్‌లో ఓడించడం ద్వారా బీఆర్ఎస్‌కు గట్టి రాజకీయ సందేశం ఇవ్వాలని కాంగ్రెస్ భావించే అవకాశం ఉంది. అధికారంలో ఉన్న సమయంలో జరిగే ఉపఎన్నికలో ఓటమి ఎదురైతే అది ప్రభుత్వ ప్రతిష్ఠపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో కాంగ్రెస్‌కు ఈ పోరు అత్యంత కీలకంగా మారుతుంది.



**కేసీఆర్‌కు భారీ రిస్క్**

అయితే కేసీఆర్ కూడా ఈ సవాల్‌ను స్వీకరించడం అంత సులభమైన నిర్ణయం కాదు. ఉపఎన్నికలో గెలిస్తే బీఆర్ఎస్‌కు భారీ రాజకీయ లాభం చేకూరుతుంది. అదే సమయంలో ఓటమి ఎదురైతే పార్టీపై, కేసీఆర్ నాయకత్వంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. ఇప్పటికే గత ఎన్నికల ఫలితాలతో ఎదురుదెబ్బ తిన్న బీఆర్ఎస్‌కు గజ్వేల్ ఉపఎన్నిక ఫలితం కీలకంగా మారనుంది.

దీంతో రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేసీఆర్ ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. కేసీఆర్ రాజీనామా చేసి గజ్వేల్‌లో ఉపఎన్నికకు వెళ్తే.. అది కేవలం ఒక నియోజకవర్గ ఎన్నికగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, బీఆర్ఎస్ పునరాగమనానికి రెఫరెండంగా మారే అవకాశం ఉంది.

# 'పార్ట్‌టైం' బతుకులు!

(మొదటి పేజీ తరువాయి)

పాటు అదనపు విధులు కూడా అప్పగిస్తున్నారని చెబుతున్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు సెలవులో ఉన్నప్పుడు వారి పీరియడ్లను కూడా పార్ట్‌టైం టీచర్లతోనే భర్తీ చేయిస్తున్నారని, సూపర్‌విజన్, సెల్ఫ్‌స్టడీ, నైట్ స్టే, హాలిడే డ్యూటీలు, హౌస్ మాస్టర్ వంటి అదనపు బాధ్యతలను సైతం తమపై మోపుతున్నారని ఆరోపిస్తున్నారు.

**సీనియర్ల ఒత్తిడితో మరింత ఇబ్బందులు**

డెమోలకు హాజరై ఎంపికై పార్ట్‌టైం టీచర్లుగా చేరిన తమకు రెగ్యులర్ ఉద్యోగుల నుంచి సహకారం అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత పీరియడ్ల కంటే అదనంగా క్లాసులు తీసుకోవాల్సి వస్తోందని, ఒక ఉపాధ్యాయుడు సెలవులో ఉంటే అతని పనిభారం మొత్తం తమపైనే పడుతోందని అంటున్నారు. సాయంత్రం నిర్ణీత సమయం తర్వాత పాఠశాలలో ఉండాల్సిన నిబంధన తమకు లేకపోయినా, నైట్ స్టే, సెలవు రోజుల విధులు వంటి బాధ్యతలు అప్పగిస్తున్నారని చెబుతున్నారు. విధులు నిర్వహించలేమని చెబితే ఉద్యోగం వదిలి వెళ్లాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు.

**దినసరి కూలీ కంటే తక్కువేనా?**

ఎంతో కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినప్పటికీ తమ పరిస్థితి దినసరి కూలీల కంటే మెరుగ్గా లేదని పార్ట్‌టైం టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు రూ.18,200 వేతనం అంటే రోజుకు సుమారు రూ.600 మాత్రమే వస్తుందని, ఆరోగ్య సమస్యలతో సెలవు తీసుకున్నా వేతనంలో కోత పడుతోందని చెబుతున్నారు. పీరియడ్ల సంఖ్య ఆధారంగా వేతనాలు చెల్లించడం వల్ల సెలవులు, సెలవు దినాలు, విద్యాసంస్థలకు పనిదినాలు తక్కువగా ఉన్న సమయాల్లో ఆదాయం మరింత తగ్గుతోందని అంటున్నారు. మరోవైపు పని మాత్రం తగ్గడం లేదని, తక్కువ వేతనాలకు అధిక పనిని చేయించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వమే ఆదుకోవాలి**

పార్ట్‌టైం ఉద్యోగుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే వేతనాలు పెంచాలని వారు కోరుతున్నారు. 'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. పీరియడ్ల ప్రాతిపదికన కాకుండా నెలవారీగా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గురుకుల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకంగా పనిచేస్తున్న తమ శ్రమకు కనీస గుర్తింపు, గౌరవం కల్పించాలని, నిర్ణీత నిబంధనలకు అనుగుణంగానే విధులు కేటాయించాలని పార్ట్‌టైం ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రైతులకు గుడ్‌న్యూస్..



ముద్ర, అమరావతి:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులు, అమరావతి రాజధాని అభివృద్ధి, రహదారులు, రైల్వే లైన్, వరద నష్టం పునరుద్ధరణ, వైద్య, న్యాయ రంగాలకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు అమరావతి మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన భూసమీకరణ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు..

**రైతులకు గుడ్ న్యూస్..**

తోతాపురి మామిడి రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులకు రూ.281 కోట్ల మద్దతు ధర నిధులు అందించాలని నిర్ణయించారు. మార్క్‌ఫెడ్ ద్వారా స్వల్పకాలిక రుణాలు అందించేందుకు కూడా కేబినెట్ అనుమతి ఇచ్చింది. రైతులకు సంబంధించిన అన్ని అంశాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పార్థసారథి తెలిపారు. ఇక, పొగాకు రైతులకు రూ.94 కోట్ల ఆర్థిక సహాయం అందించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మార్క్‌ఫెడ్ ద్వారా ఈ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.

**భూసమీకరణకు ఆమోదం**

అమరావతిలో రైల్వే లైన్, ఇన్నర్ రింగ్ రోడ్, గ్రిడ్ రోడ్ల విస్తరణ కోసం మొత్తం 6,212.50 ఎకరాల భూసమీకరణ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కంతేరు గ్రామంలో 974 ఎకరాలు, తాడికొండ గ్రామంలో 5,238.50 ఎకరాలు భూసమీకరణ చేయనున్నారు. ఎర్రుపాలెం–నంబూరు మీదుగా కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. రైల్వే మార్గానికి ఇరువైపులా 50 మీటర్ల చొప్పున మొత్తం 100 మీటర్ల బఫర్‌తో భూముల సేకరణ చేపట్టనున్నారు. రైతుల విజ్ఞప్తుల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

**రూ.759.79 కోట్లతో అమరావతి సంగమం**

అమరావతిలోని శాఖమూరులో రూ.759.79 కోట్లతో అమరావతి సంగమం ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందులో రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, సుపరిపాలన సంస్థలు ఉండనున్నాయి. ఈ ప్రాజెక్టుకు డీపీఎల్ నుంచి రూ.310.08 కోట్లు, ఏపీహెచ్ఆర్‌డీఐ నుంచి రూ.277.94 కోట్లు, ఏపీ సీఆర్‌డీఏ నుంచి రూ.171.76 కోట్లు సమకూర్చనున్నారు.

**ఎల్పీఎస్ రోడ్లపై కీలక నిర్ణయం**

అమరావతి రాజధాని నగరంలోని ఎల్పీఎస్ రోడ్ల నిర్మాణంపై కూడా కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బిటుమినస్ రోడ్లను నిర్మించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. రాజధాని నగరంలో కొత్త భూ కేటాయింపులకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. మంత్రుల బృందం చేసిన సిఫార్సులకు ఆమోదం తెలిపింది.

**నాలుగు జిల్లాల్లో వరద నష్టం పనులు**

కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో వరదల కారణంగా దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టనున్నారు. నాలుగు జిల్లాల్లో మొత్తం 78 వరద నష్టం పనులకు రూ.6.25 కోట్లను కేటాయించనున్నారు. మరోవైపు.. వెలిగొండ టన్నెల్–2 వద్ద బోరింగ్ యంత్రాన్ని తొలగించేందుకు రూ.11.63 కోట్లు కేటాయించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఈ నిధులను వినియోగించనున్నారు.

న్యాయ, వైద్య రంగాల్లోనూ కీలక నిర్ణయాలు మంగళగిరి అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి కోర్టుకు 21 పోస్టులు మంజూరు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే రాజమహేంద్రవరం ఈఎస్ఐ ఆసుపత్రి ఆధునీకరణ ప్రతిపాదనకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో న్యాయ, వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# బీజేపీ పోరుబాట..

ముద్ర, హైదరాబాద్:

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకత్వం సచివాలయం ముట్టడికి యత్నించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితర నేతలు సచివాలయం వద్ద ఆందోళనకు దిగారు. సచివాలయం సౌత్ ఈస్ట్ గేటు వద్ద బీజేపీ నేతలు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, గౌతం రావు, బీజేవైఎం అధ్యక్షుడు గణేష్ కుండే, బండారు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన నేపథ్యంలో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. సచివాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన బీజేపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎంపీ డీకే అరుణను అరెస్ట్ చేసి గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేసేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం దుర్మార్గమని బీజేపీ నేతలు విమర్శించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అన్నారు.

కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో అనేక మంది యువత చదువులు పూర్తయినా ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఫీజులు చెల్లించేందుకు తల్లిదండ్రులు అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

ఈ సందర్భంగా.. తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులకు అడ్డంకులు సృష్టిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకపోవడం వల్ల పేద విద్యార్థుల చదువులు, వారి భవిష్యత్ దెబ్బతింటున్నాయని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బకాయిలు చెల్లించలేని పరిస్థితి ఉంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి గద్దె దిగాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.



# హైదరాబాద్ ప్రజలకు మరో ఊరట

ముద్ర, హైదరాబాద్:

హైదరాబాద్‌లో నిర్మించిన అతిపెద్ద స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. సైదాబాద్‌లోని నల్లగొండ ఎక్స్ రోడ్డులో రూ.620 కోట్లతో నాలుగు లేన్లుగా 3.32 కిలోమీటర్ల మేర నిర్మించిన వంతెనను గురువారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. చార్మినార్, సంతోష్‌నగర్, ఛాదర్‌ఘాట్, మలక్‌పేట్ మీదుగా దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులకు సైదాబాద్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పెద్ద సమస్యగా ఉండేది. ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కొత్త స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో ఈ సమస్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నగరంలో 2.3 కిలోమీటర్ల పొడవుతో ఇందిరా పార్కు–వీఎస్‌టీ స్టీల్ బ్రిడ్జి పొడవైన వంతెనగా ఉంది. సైదాబాద్ బ్రిడ్జి 3.32 కిలోమీటర్ల పొడవుతో దానిని మించింది. నల్లగొండ ఎక్స్ రోడ్డు నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా ఓవైసీ జంక్షన్ వరకు ట్రాఫిక్‌కు అవాంతరాలు లేకుండా ఈ కారిడార్‌ను అభివృద్ధి చేశారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు సిద్ధం



ముద్ర ఢిల్లీ :

రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు మధ్యవర్తిత్వం సహా ఎలాంటి సహాయం అందించేందుకైనా భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఆ రెండు దేశాలు కోరితే శాంతి స్థాపనకు కృషి చేస్తామన్నారు. యుద్ధక్షేత్రంలో ఈ వివాదం పరిష్కారం కాదు అనేది భారత్ వైఖరి అని మరోసారి స్పష్టం చేశారు. సంప్రదింపులు, దౌత్యపరమైన చర్చలతోనే వీటికి ముగింపు ఉంటుందన్నారు. శాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (SCO) సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ అయిన కొన్ని రోజులకే విదేశాంగ మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రస్తుతం ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న ఎస్ జైశంకర్.. ఆ దేశ విదేశాంగ మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వాణిజ్య నౌకలపై ఇటీవల జరుగుతున్న దాడులు, నల్ల సముద్రంలో భద్రతా పరిస్థితులపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా భారత నావికులపై జరుగుతున్న దాడులపై జైశంకర్ ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలాఉంటే, మూడు రోజుల పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి జైశంకర్ సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు ఉక్రెయిన్, పోలాండ్‌లలో పర్యటించనున్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం.. ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతా పరిస్థితులపై ఆయా దేశాల దౌత్యవేత్తలతో చర్చించనున్నారు.

## కివీ పండుతో లాభాలు

కివీలో విటమిన్ Cతో పాటు పీచు, ఇతర సూక్ష్మపోషకాలు ఉంటాయి. సమతుల్య ఆహారంలో భాగంగా కివీని చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. రోజులో ఒకటి లేదా రెండు కివీలు తీసుకోవచ్చు.



## అసెంబ్లీ పనులను పరిశీలించిన గుత్తా



హైదరాబాద్: ఈ నెల 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అసెంబ్లీ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరిశీలించారు. మండలి కార్యదర్శులు డా. నరసింహాచార్యులు, ఆర్. తిరుపతితో కలిసి సెంట్రల్ హాల్, సీఎం రేవంత్ రెడ్డి ఛాంబర్ తదితర పనులను పర్యవేక్షించారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడొద్దని, సమావేశాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని హెచ్చరించారు.

## ఎన్‌సీఏఏ తరహా కాలేజియేట్ క్రీడా వ్యవస్థపై తెలంగాణ కసరత్తు




**ముద్ర, హైదరాబాద్,** : అమెరికా ఎన్‌సీఏఏ నమూనాలో తెలంగాణలో సమగ్ర కాలేజియేట్ క్రీడా వ్యవస్థ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (క్రీడలు) జయేష్ రంజన్ తెలిపారు. గచ్చిబౌలి క్రీడా సముదాయంలో SATG, అమెరికా కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో ఎన్‌సీఏఏ మాజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కెవిన్ లెన్నన్‌తో నిర్వహించిన సమావేశాల్లో క్రీడాకారుల అభివృద్ధి, స్కాలర్‌షిప్‌లు, విద్యా ప్రమాణాలు, క్రీడా నిర్వహణపై చర్చించారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాలు, జాతీయ, అంతర్జాతీయ పోటీల వరకు క్రీడాకారుల ఎదుగుదలకు సమగ్ర వ్యవస్థ అవసరమని జయేష్ రంజన్ పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒలింపియన్ సైనా నెహ్వాల్, ఒలింపియన్ సత్తి గీత, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇస్మాయిల్ బేగ్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. మల్లారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఉన్నతాధికారులు, విద్యాసంస్థలు, క్రీడా సంఘాలు, అకాడమీలు మరియు ఇతర భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధం కండి

- **అన్ని శాఖలు ముందస్తు సమాచారంతో సిద్ధంగా ఉండాలి**
- **ప్రతి శాఖలో సమావేశాల కోసం నోడల్ అధికారిని నియమించుకోవాలి: సీఎస్ సంజయ్ జాజు**



**ముద్ర, హైదరాబాద్** : ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగే ప్రశ్నలకు తగిన సమాధానాలను త్వరితగతిన అందించేందుకు అన్ని శాఖలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అసెంబ్లీ సమేశాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ గౌరవ సభ్యులు ప్రస్తావించే అంశాలపై సంబంధిత శాఖలు తగిన సమాచారంతో సిద్ధంగా ఉండాలని, ప్రతి శాఖ తరఫున అసెంబ్లీలో ఒక నోడల్ అధికారిని నియమించి, ప్రశ్నలకు సమాధానాల తయారీ, సమాచార సేకరణ, సమన్వయం తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. ఉన్నతాధికారులు, విభాగాధిపతులు అవసరమైన సమాచారంతో ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, శాసనసభలో ఏదైనా ప్రశ్నకు సంబంధించి అదనపు సమాచారం అవసరమైన సందర్భంలో వెంటనే సంబంధిత శాఖల నుంచి వివరాలను సేకరించి, నిర్ణీత సమయంలో సమాధానం అందించే విధంగా సమన్వయ వ్యవస్థను పటిష్టం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రశ్నోత్తరాలకు సంబంధించిన సమాచారాన్ని అసెంబ్లీ అధికారులకు వెంటనే అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, బిఎండి ఎక్కా, వాణి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నన్ను బెదిరిస్తే భయపడను: సీఎం రేవంత్ రెడ్డి



**ముద్ర, హైదరాబాద్** : తననెవరూ బెదిరించవద్దని.. బెదిరిస్తే భయపడనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాతబస్తీలోని నల్గొండ ఎక్స్ రోడ్డు నుంచి ఒవైసీ జంక్షన్ వరకు నిర్మించిన భారీ స్టీల్ ఫ్లైఓవర్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఇతర ప్రజాప్రతినిధు లతో కలిసి సీఎం పాల్గొని మాట్లాడారు. ''బెదిరిస్తే భయపడను. స్నేహంతోనే నన్ను గెలవగలరు. నేను ఎవరికీ గులామ్‌ను కాదు.. దోస్తీకి మాత్రమే గులామ్‌ను. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. గెలుపోటములు సహజం'' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

**ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ**

ఈ వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం సకాలంలో నిధులు ఇవ్వలేదని సీఎం విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి త్వరగా వంతెన పూర్తిచేసిందని చెప్పారు. తమ ప్రాంత అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఒవైసీ ప్రభుత్వంతో పోరాటానికైనా సిద్ధంగా ఉంటారన్నారు. ''ఈ ప్రాంతమంతా ఓల్డ్ సిటీ కాదు.. ఇది ఒరిజినల్ సిటీ. పాతబస్తీలో అణువణువూ నాకు తెలుసు. మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. అది పూర్తయితే పర్యాటకంగా, రవాణాపరంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తిచేశాం. పాతబస్తీ మెట్రోను పూర్తిచేస్తామని చెప్పాం.. చేసి చూపిస్తాం. నాలాలపై ఆక్రమణలను తొలగించి మురుగు సమస్య లేకుండా చేస్తాం. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే.. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. ప్రతి నెలా రేషన్‌కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం''అని రేవంత్ అన్నారు.

# సాగర్ నీళ్లపై సమరశంఖం..

- **10 రోజుల డెడ్‌లైన్..**
- **రైతు ధర్నాలో కేటీఆర్ ఫైర్**
- **కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు**
- **సాగర్‌లో నీళ్లున్నా విడుదల చేయరా?**
- **షెడ్యూల్ రాకపోతే పాదయాత్ర**

**ముద్ర, నల్లగొండ :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో రైతు సమస్యలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళనకు దిగారు. నాగార్జునసాగర్ నుంచి సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ NSP గ్రౌండ్‌లో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమై వెయ్యి రోజులు అవుతున్నాయని, ఈ కాలంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్‌ఎస్ నిర్వహిస్తున్న ధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు చేసిందని ఆరోపించారు. అయినప్పటికీ వేలాది మంది రైతులు తరలివచ్చి తమకు మద్దతుగా నిలిచారని చెప్పారు.

బీఆర్‌ఎస్ హయాంలో తెలంగాణ దేశానికే ధాన్యాగారంగా నిలిచిందని కేటీఆర్ అన్నారు. ఆ సమయంలో రైతులు ధీమాగా బతికారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో కళ్లముందే పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. రైతు డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. యూరియా కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, రైతుబంధు, రైతుబీమా పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.



ఎన్నికల సమయంలో కేసీఆర్ చెప్పిన విషయాలే ఇప్పుడు నిజమవుతున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఓటేసిన పాపానికి రైతులకు మూడుసార్లు రైతుబంధు నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. రుణమాఫీ కూడా సంపూర్ణంగా జరగలేదని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని గల్లా పట్టి అడుగుతామని, నిలదీస్తామని స్పష్టం చేశారు. సాగునీటి విడుదలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఇద్దరు మంత్రులు ఉమ్మడి జిల్లాకు శనిలా దాపురించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో శ్రీశైలం నీటిమట్టం 875 అడుగులకు చేరగానే సాగర్‌కు నీటిని విడుదల చేయించామని గుర్తుచేశారు.

ప్రస్తుతం వానాకాలం సీజన్‌కు సరిపడా నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ఎడమ కాలువ ఆయకట్టు రైతులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎడమ కాలువ ఆయకట్టు ప్రజలపై పగబట్టినట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మిగులు జలాల ఆధారంగా వెలిగొండ ప్రాజెక్టును నిర్మించారని కేటీఆర్ అన్నారు. వెలిగొండ నుంచి నీళ్లు వెళ్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెలిగొండకు నీళ్లు తరలించడం గురుదక్షిణగా మారిందని, ముఖ్యమంత్రి మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై మరిన్ని విమర్శలు చేసిన కేటీఆర్.. ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకోవడానికే సీఎం రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వినాయక చవితిలోగా సాగునీటి విడుదల షెడ్యూల్ ఇవ్వకపోతే కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. పది రోజుల్లోగా షెడ్యూల్ రాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

## హుస్నాబాద్‌లో పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి



**ముద్ర, హైదరాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో సిద్దిపేట–ఎల్కతుర్తి రహదారిపై పెండింగ్ కల్వర్టులు, మిట్టపల్లి ఆర్ఓబీ పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్కతుర్తి జంక్షన్ వద్ద బాటిల్‌నెక్ సమస్యను పరిష్కరించడంతో పాటు కరీంనగర్–ఎల్కతుర్తి, ఎల్కతుర్తి–హనుమకొండ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రోడ్డు మౌలిక వసతులు అత్యంత కీలకమని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అవినీతి అభివృద్ధిపై అసెంబ్లీలో తేల్చుకుందాం రండి..

**బీఆర్‌ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు మంత్రి అడ్లూరి సవాల్..**
**ఉనికి కాపాడుకోవడానికి బీఆర్‌ఎస్ ప్రయత్నం..**
**వెయ్యి రోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్ కొప్పుల ఈశ్వర్ కి పంపిస్తా..**
**ప్రోగ్రెస్ రిపోర్టులో తప్పులుంటే దేనికైనా సిద్ధం..**
**విలేకరుల సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్..**

**ముద్ర, ధర్మపురి:** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు బీఆర్‌ఎస్ చేస్తున్న అవినీతి ఆరోపణలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు. కేటీఆర్, హరీష్ రావులు మాజీ సీఎం కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలని అన్నారు. ధర్మపురిలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు గ్యారంటీలను అమలు చేస్తోందని, అర్హులకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్లు, పేపర్ లీకేజీలకే పరిమితమైన ఉద్యోగ నియామకాలకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం 50 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందన్నారు.

ధర్మపురి నియోజకవర్గంలో తన హయాంలో రూ.141 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ఎల్లంపల్లి భూ నిర్వాసితులకు రూ.17 కోట్లు విడుదల చేయించడంతో పాటు డిగ్రీ కళాశాల, ఐటీఐ, ధర్మపురి ఆలయ అభివృద్ధి, సివరేజ్ ప్లాంట్ వంటి పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రోళ్లవాగు ప్రాజెక్టు, అక్కపల్లి లిఫ్ట్, పత్తిపాక రిజర్వాయర్ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘన భట్ల దినేష్, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సాగౌడ్, వెల్గటూర్ మండల పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, పెగడపల్లి మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, నాయకులు



వేముల రాజుతో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

**కుమ్మరిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు**



ఇదిలా ఉండగా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.67 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారికి షూస్, బ్యాగులు అందజేశారు. సంక్షేమ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు వారానికి ఒకరోజు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల ఆమని, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, వెల్గటూర్ తహసీల్దార్ తో పాటు పలువురు అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## అమెరికాలో కన్న కూతురు పెళ్లి.. టీవీలో చూసిన తల్లిదండ్రులు..!



**ముద్ర, హుజూర్‌నగర్:** కన్న కూతురి పెళ్లిని దగ్గరుండి చూడాలనుకున్న ఆ తల్లిదండ్రుల ఆశ నెరవేరలేదు. అమెరికాలో జరిగిన కూతురి వివాహాన్ని ఇంట్లో టీవీ ద్వారా వీక్షిస్తూ.. తాళి కట్టిన వేళ టీవీకే అక్షింతలు వేసి ఆశీర్వదించిన హృదయ విదారక ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని వేపల సింగారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జయ రాజు, జ్యోతి దంపతుల ఏకైక కుమార్తె హిమబిందు అమెరికాలో ఉద్యోగం చేస్తోంది. అక్కడే రోహిత్ కుమార్ అనే యువకుడిని ప్రేమించిన ఆమె.. ఇరువురూ వివాహం చేసుకోవాలని నిర్ణయించు కున్నారు. అయితే ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణాల వల్ల తల్లిదండ్రు లు అమెరికాకు వెళ్లలేకపోయారు.దీంతో అమెరికాలో జరిగిన వివాహాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తల్లిదండ్రులు ఇంట్లోని టీవీలో వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. పెళ్లి వేడుకలో తాళి కట్టే సమయం రాగానే టీవీ తెరపై కనిపిస్తున్న కూతురు, అల్లుడిని చూస్తూ తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. తాళి కట్టిన అనంతరం టీవీకే అక్షింతలు వేసి కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. కూతురి పెళ్లి జరిగిందన్న ఆనందం ఒకవైపు.. జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టమైన వివాహానికి స్వయంగా హాజరుకాలేక పోయామన్న బాధ మరోవైపు.. ఆ తల్లిదండ్రుల మనసులను కలచివేసింది. అనంతరం బంధువులు, గ్రామస్తుల కోసం సంప్రదాయబద్ధంగా విందు ఏర్పాటు చేశారు. సాంకేతికత దూరాలను చెరిపేసినా.. కన్న కూతురి పెళ్లిని ప్రత్యక్షంగా చూసి ఆశీర్వదించలేని తల్లిదండ్రుల వేదన మాత్రం తీరలేదు. ఈ ఘటన మానవ సంబంధాలు, ఆర్థిక పరిస్థితులు, మారుతున్న జీవన విధానంపై ఆలోచింపజేస్తోంది.

## బంగారం యూటర్న్.. తగ్గినట్లే తగ్గి మళ్లీ ₹1.60 లక్షల స్థాయికి..

**ముద్ర, ఢిల్లీ** : తగ్గినట్లే తగ్గిన బంగారం ధరలు అనూహ్యంగా మళ్లీ పెరిగాయి. గత ఆరు రోజులుగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఒక్క రోజులోనే 10 గ్రాముల మేలిమి పసిడి ధర దాదాపు రూ.4 వేలు పెరిగింది. దీంతో మళ్లీ రూ.1.60 లక్షల మార్కును చేరుకుంది.

బుధవారం 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,100గా ఉంది. హైదరాబాద్‌లో స్పాట్‌గోల్డ్ 10 గ్రాముల ధర గురువారం సాయంత్రం 7 గంటల సమయానికి రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. వెండి సైతం దాదాపు రూ.5వేలు మేర పెరిగి రూ.2.41 లక్షలు వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,477 డాలర్ల కొనసాగుతుండగా.. వెండి 66 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## స్వర్ణోత్సవ వేడుకల్లో దశరథ జనార్దన్

**ముద్ర, గుంటూరు:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకల్లో జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాను ఎం.ఏ. ఎకనామిక్స్ అభ్యసించిన అదే విశ్వవిద్యాలయానికి స్వర్ణోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా రావడం ఎంతో గర్వంగా, మరపురాని అనుభూతిగా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవ వేడుకల నిర్వాహకులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
శుక్రవారం 04.09.2026



నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిననేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

## వృద్ధాప్యం: సాధారణ లక్షణం మాత్రమే

ఒక ఆసుపత్రి డైరెక్టర్ వృద్ధులకు ఈ సలహాలు ఇచ్చారు: మీరు అనారోగ్యంతో లేరు, మీరు వృద్ధాప్యంలోకి వెళుతున్నారు. మీరు వ్యాధులుగా భావించే అనేక పరిస్థితులు నిజానికి వ్యాధులు కావు. అవి మీ శరీరం వృద్ధాప్యంలోకి వెళుతోందనడానికి సంకేతాలు మాత్రమే.

**మతిమరుపు అల్జీమర్స్ కాదు:** ఇది వృద్ధాప్య మెదడు యొక్క స్వీయ-రక్షణ విధానం. ఇది మెదడు వృద్ధాప్యం, వ్యాధి కాదు. మీరు మీ తాళాలు ఎక్కడ పెట్టారో మర్చిపోయినా, మీరే వాటిని కనుక్కోగలిగితే, అది చిత్తవైకల్యం కాదు. నెమ్మదిగా నడవడం, కాళ్లు స్థిరంగా లేకపోవడం పక్షవాతం కాదు, కండరాల క్షీణత మాత్రమే. దీనికి పరిష్కారం మందులు వేసుకోవడం కాదు, నిరంతరం కదులుతూ ఉండటం.



**నిద్రలేమి ఒక వ్యాధి కాదు:** ఇది మెదడు తన లయను సర్దుబాటు చేసుకోవడం మాత్రమే. ఇది నిద్రా విధానంలో వచ్చే మార్పు. నిద్ర మాత్రలు వేసుకోకండి. నిద్ర మాత్రలపై దీర్ఘకాలం ఆధారపడటం వల్ల పడిపోయే ప్రమాదం, జ్ఞాపకశక్తి క్షీణత పెరుగుతాయి. వృద్ధులకు ప్రశాంతమైన నిద్ర రావడానికి ఉత్తమ మార్గం పగటిపూట ఎక్కువ ఎండలో ఉండటం మరియు క్రమమైన నిద్రా సమయాన్ని పాటించడం. శరీర నొప్పులు కీళ్లవాతం (రుమాటిజం) కాదు, నాడీ వ్యవస్థ వృద్ధాప్యానికి సహజ ప్రతిస్పందన మాత్రమే. ఎముకలు వదులుగా, సన్నగా మారడం నిజమే, కానీ 99% "శరీర నొప్పులు" వ్యాధి కాదు, నెమ్మదించిన నాడీ ప్రసరణ వల్ల నొప్పి ఎక్కువగా అనిపించడమే. దీన్ని "సెంట్రల్ సెన్సిటైజేషన్" అంటారు, ఇది వృద్ధులలో సాధారణంగా కనిపించే శారీరక మార్పు. దీనికి మందు కాదు, వ్యాయామమే మందు.

**అధిక కొలెస్ట్రాల్:** వృద్ధులు ఎక్కువ కాలం జీవించినందున వారి కొలెస్ట్రాల్ స్థాయి కొంచెం ఎక్కువగా ఉంటుంది. హార్మోన్లు మరియు కణ త్వచాలను తయారు చేయడానికి కొలెస్ట్రాల్ ముడి పదార్థం. కొలెస్ట్రాల్ స్థాయి చాలా తక్కువగా ఉంటే రోగనిరోధక శక్తి తగ్గే అవకాశం ఉంది. వృద్ధులలో రక్తపోటు తగ్గించడానికి మార్గదర్శకాలు <150/90 mmHg, యువకులకు వర్తించే <140/90 ప్రమాణం కాదు.

**వృద్ధాప్యం ఒక వ్యాధి కాదు:**
ఇది మనం ఇంకా చేయగలిగినంత కాలం ఆస్వాదించవలసిన ఒక అనివార్యమైన ప్రయాణం. వృద్ధులకు మరియు వారి పిల్లలకు కొన్ని మాటలు. పిల్లలకు అత్యంత ముఖ్యమైనది తల్లిదండ్రులను అవసరమైనప్పుడు మాత్రమే డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లడం కాదు, వారితో కలిసి నడవడం, కొంత ఎండలో గడపడం, వారితో మాట్లాడటం, వారితో అనుబంధాన్ని కొనసాగించడం.

**ఒక ఆంకాలజిస్ట్ చెప్పిన మాటలు:**
మధ్య వయస్సు 50 సంవత్సరాలకు మొదలై 70 సంవత్సరాలకు ముగుస్తుంది.
స్వర్ణయుగం 70కి మొదలై 80కి ముగుస్తుంది.
వృద్ధాప్యం 80కి మొదలై 90కి ముగుస్తుంది.
దీర్ఘాయువు 90కి మొదలై మరణంతో ముగుస్తుంది.
వృద్ధులకు ప్రధాన సమస్య ఒంటరితనం. సాధారణంగా భార్యాభర్తలు ఇద్దరూ ఒకేసారి చనిపోరు: ఒకరు ముందు వెళ్తారు. కొంత కాలానికి, వితంతువు లేదా వితంతువరుడు తమ కుటుంబానికి భారంగా మారతారు. అందుకే వృద్ధులు తమ స్నేహితులతో సంబంధాన్ని కోల్పోకుండా, తరచుగా కలుసుకుని, మాట్లాడుకోవడం చాలా ముఖ్యం, తద్వారా మీ పిల్లలకు, మనవలకు భారంగా మారకుండా ఉండవచ్చు – వారు మీకు ఎప్పటికీ ఈ విషయం చెప్పకపోవచ్చు. నా సలహా ఏమిటంటే మీ జీవితంపై నియంత్రణ కోల్పోకండి. అంటే ఎప్పుడు, ఎవరితో బయటకు వెళ్లాలి, ఏం తినాలి, ఎలా దుస్తులు వేసుకోవాలి, ఎవరికి ఫోన్ చేయాలి, ఎన్నింటికి నిద్రపోవాలి, ఏమి చదవాలి, ఎలా సరదాగా గడపాలి, ఏమి కొనాలి, ఎక్కడ నివసించాలి – ఇవన్నీ మీరే స్వేచ్ఛగా నిర్ణయించుకోవాలి. ఎందుకంటే ఈ విషయాలన్నీ మీరు స్వతంత్రంగా చేయలేకపోతే, మీరు ఇతరులకు భారంగా మారి, భరించలేని వ్యక్తిగా మారిపోతారు.

**త్వరిత పరీక్ష:** మీరు ఈ సందేశాన్ని ఎవరికీ ఫార్వర్డ్ చేయకపోతే, మీరు స్నేహితులు లేని, ఒంటరి, అసంతృప్తి వ్యక్తి అని అర్థం. మీరు విలువైనదిగా భావించే వారికి ఈ సందేశాన్ని పంపండి, మీరు ఎప్పటికీ పశ్చాత్తాపపడరు!

**శుభాకాంక్షలు!**
**దేవుడు మనందరినీ దీవించుగాక!**
**మీ చినబాబు**

## బౌద్ధ సన్యాసిగా మారేందుకు రూ.47 కోట్ల కంపెనీ అమ్మకానికి!

థాయ్‌లాండ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. బౌద్ధ సన్యాసిగా మారే ప్రణాళికల్లో భాగంగా తన ఐస్‌క్రీమ్ కంపెనీని రూ.47 కోట్లకు అమ్మకానికి పెట్టారు. కొనుగోలుదారుని పరిచయం చేసిన వారికీ సుమారు రూ.1.4 కోట్లు ఫీజుగా చెల్లిస్తానని ఆయన ప్రకటించినట్లు స్థానిక మీడియా తెలిపింది. సిరిపాంగ్ అకారశ్రీయుక్ అనే వ్యాపారవేత్త 1999లో 'హావెల్స్' పేరుతో ఐస్‌క్రీమ్ కంపెనీని స్థాపించారు. ఒకప్పుడు ఎంతో పేరు పొందిన ఈ బ్రాండ్.. పోటీ మార్కెట్ వంటి కారణాలతో వెనుకబడిపోయింది. ఈ క్రమంలోనే సంసార జీవితాన్ని విడిచిపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సిరిపాంగ్ ఇటీవల ప్రకటించారు. బౌద్ధ సన్యాసిగా మారాలని 15 ఏళ్లుగా ప్రణాళిక వేసుకుంటున్నట్లు చెప్పారు. దీనికి ఇంకా రెండేళ్ల సమయం ఉందని.. ఆ లోపు ఓ ఆశ్రమాన్ని స్థాపించి, అక్కడ ధ్యానం సాధన చేస్తానని చెప్పారు. జ్ఞానోదయం పొందడం కోసం ఆధ్యాత్మిక సాధనకు తనను తాను అంకితం చేసుకోవడమే దీర్ఘకాలిక లక్ష్యమని వెల్లడించారు. బౌద్ధమతంపై అనేక రచనలు చేశారు. బుద్ధుని బోధనలపై ప్రసంగాలిచ్చారు.



## మొబైల్ కు దూరంగా ఉండండిలా

నేటి కాలంలో చాలా మంది చేతులు పుస్తకాలు కనిపించకపోయినా.. మొబైల్ మాత్రం తప్పనిసరిగా ఉంటుంది. అవసరాలు ఏదైనా ఆత్మీయ బంధువు వలె ఈ ఫోన్ వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. ఎక్కువగా నష్టాలే ఉన్నాయని చాలా మంది నిపుణులు అంటున్నారు. ఫోన్ వాడకం వల్ల ఆరోగ్యంతో పాటు కెరీర్ పై కూడా ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఖాళీ సమయం దొరికితే ఒకప్పుడు పుస్తకాలు చదువుకొని జ్ఞానం పెంచుకునేవారు. కానీ ఇప్పుడు మొబైల్ లో పనికిరాని వీడియోలు చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని కొందరు ఆవేదన చేస్తున్నారు. కొన్ని నివేదికల ప్రకారం ఇప్పటికే చాలా మంది మొబైల్ కు బానిసలు అయినట్లు తెలుపుతున్నాయి. అయితే ఈ ఫోన్ నుండి దూరం పోవాలంటే ఏం చేయాలి?

**ఉదయం ఉదయం చేయాల్సిన పని ఇది..**
చాలా మంది నిద్ర లేవగానే ముందుగా ఏమైనా మెసేజ్ లు వచ్చాయా? ఎవరైనా ఫోన్ చేశారా? అన్న విషయం తెలుసుకునేందుకు ముందుగా మొబైల్ నే దర్శించుకుంటారు. ఆ తర్వాతే మిగతా పనులను ప్రారంభిస్తారు. అయితే ఇలా చేయడం వల్ల ఆ చూసే మెసేజ్ లేదా కాలింగ్ మనకు ప్రతికూలంగా ఉంటే మనసులో నెగటివ్ ఏర్పడుతుంది. ఇది రోజంతా ప్రభావం చూపుతుంది. అందువల్ల ఉదయం లేవగానే ఫోన్‌ను చూడకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండేందుకు వ్యాయామం లేదా ధ్యానం చేసేందుకు ప్రయత్నించాలి. సాధ్యమైనంతవరకు బ్రేక్ ఫాస్ట్ అయ్యేంతవరకు ఫోన్ వైపు చూడకుండా ఉండాలి.

**రాత్రి సమయంలో..**
రాత్రిళ్ళు కూడా చాలామంది ఫోన్ చూసే నిద్రపోతుంటారు. కొందరు మానసిక ఆనందం కోసం సినిమాలు లేదా ఇతర వీడియోలు చూస్తే.. మరికొందరు గేమ్స్ వంటివి ఆడుతూ నిద్రపోతుంటారు. ఇలా చేయడం వల్ల మొబైల్స్ స్క్రీన్ మెదడుపై ఎక్కువగా ప్రభావం పడి నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుంది. అందువల్ల పడుకునే గంటకు ముందే మొబైల్ ను దూరంగా ఉంచాలి. అర్జెంటు కాల్స్ వస్తే ఫోన్ లిఫ్ట్ చేయకుండా ఉండడమే మంచిది.

**ఖాళీ సమయంలో..**
ఎవరైనా ఖాళీ సమయం దొరికితే చేతిలోని మొబైల్ తీసుకొని స్క్రోలింగ్ చేస్తూ ఉంటారు. ఇది ఒక అలవాటు నుంచి విసనంగా మారిపోయింది. అయితే ఇక నుంచి అయినా ఖాళీ సమయం దొరికితే కుటుంబ సభ్యులతో మాట్లాడడం లేదా పుస్తకాలు చదవడం లేదా మనసుకు నచ్చే ప్రదేశాలకు వెళ్లి కాసేపు మౌనంగా ఉండడం వంటివి. అలా చేయడంవల్ల కొన్ని రోజుల తర్వాత ఫోన్ ఎక్కువగా వాడే అలవాటు తగ్గిపోతుంది.

**స్క్రీన్ టైం..**
ఇప్పటికిప్పుడు ఫోన్ కు దూరంగా ఉండడం అంటే కష్టమైన పనే. అయితే మెల్లిమెల్లిగా దూరం అయ్యే ప్రయత్నాలు చేయవచ్చు. ఉదాహరణకు ఒకరోజు 10 గంటల పాటు మొబైల్ చూడాల్సి వస్తే.. మరో రోజు 9 గంటలు.. ఇంకో రోజు ఎనిమిది గంటలు.. ఇలా ప్రణాళిక ప్రకారంగా మొబైల్ వాడకాన్ని తగ్గించుకోవచ్చు..

ఏది ఏమైనా మొబైల్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది. ఎందుకంటే దీని వ్యసనంలో పడితే మిగతా వాటి కంటే ఎక్కువ ఆరోగ్యంతో పాటు ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉంది.



## నో బ్యాగ్ డే..



తెలిసి తెలియని వయసులో మానసికంగా ఇబ్బంది పడే విద్యార్థులకు బారెడు బ్యాగులతో శారీరకంగా కూడా కష్టంగా మారింది. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు శ్రమకు మించిన బరువులు మోస్తూ ఎన్నో అవస్థలు పడుతున్నారు. అయితే ఈ బ్యాగుల బరువుపై విద్యాశాఖ ఎన్ని రకాల చర్యలు తీసుకున్నా.. సరైన ఫలితాలు రావడం లేదు. దీంతో కొంత మంది విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. అయితే తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఈ బ్యాగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. నెలలో ఒక రోజు 'నో బ్యాగు డే'నిర్వహించాలని నిర్వహించింది. ఈ నో బ్యాగ్ డే అంటే ఏమిటి? ఏడాదిలో ఎన్నిసార్లు నిర్వహిస్తారు? పూర్తి వివరాల్లోకి వెళితే..

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల బ్యాగు బరువుపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతినెల మూడవ శనివారంలో విద్యార్థులు బ్యాగులు స్కూళ్లకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఈ రోజున నో బ్యాగ్ డే నిర్వహిస్తారు. ఈ విధానం ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఉండనుంది. ఈరోజు నా విద్యార్థులు ఇంటి నుంచి ఎలాంటి పుస్తకాలు తీసుకురాకుండా పాఠశాలలకు రావాలి. ఈరోజు చదువు కాకుండా ఆటలు, సృజనాత్మకత వంటి కార్యక్రమాలు నిర్వహించాలి. వీటిలో విద్యార్థుల ఆసక్తిని బట్టి కార్యక్రమాలను నిర్వహించే బాధ్యత ఉపాధ్యాయులదే ఉంటుంది. అప్పటివరకు విద్యార్థులు చదువుకున్న వాటిని ప్రాక్టికల్స్ గా అమలు చేయడానికి ఇదొక మంచి అవకాశం గా భావిస్తున్నారు. విద్యార్థులకు కేవలం చదువు ద్వారా మాత్రమే కాకుండా తమ అనుభవాత్మక రూపంలో కూడా నేర్చుకునేందుకు అవకాశం అని చెబుతున్నారు. దీనివల్ల విద్యార్థులకు చక్కగా అర్థమయ్యే అవకాశం ఉంటుందని అంటున్నారు.

అలాగే ఈ రోజున ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. అవసరాన్ని బట్టి చిత్రలేఖనం, కథలు చెప్పడం, క్విజ్ వంటి పోటీలు నిర్వహిస్తారు. వీటి ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటికి తీసేయాలా ఉపాధ్యాయులు ఆయా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

ప్రతి నెలలో మూడవ శనివారం రోజు నో బ్యాగ్ డే నిర్వహిస్తారు.. అలా ఏడాదికి పది రోజులపాటు ఇవి ఉండనున్నాయి. ఈ ఏడాదిలో సెప్టెంబర్ 19, నవంబర్ 21, డిసెంబర్ 19, ఫిబ్రవరి 20, మార్చి 20 తేదీల్లో నో బ్యాగ్ డే నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయా పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను అమలు చేయాలని విద్యాశాఖ తెలిపింది. అయితే ఈ రోజుల్లోనే విహారయాత్రలు, క్షేత్ర సందర్శనలు కూడా చేయవచ్చని విద్యాశాఖ తెలిపింది.

## ఉద్యోగం చేసుకుంటూనే కోటీశ్వరులు

డబ్బు సంపాదన రెండు మార్గాల్లో ఉంటుంది. ఒకటి ఉద్యోగం ద్వారా.. మరొకటి వ్యాపారం ద్వారా. అయితే ఉద్యోగం కంటే వ్యాపారం చేయడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని అనుకుంటూ ఉంటారు. అంతేకాకుండా సొంతంగా వ్యాపారం చేస్తే కోటీశ్వరులు కూడా కావచ్చు అని భావిస్తారు. కానీ కొన్ని ప్రణాళికల ప్రకారం వెళ్తే ఉద్యోగం చేసే వారు కూడా కోటీశ్వరులు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకోసం కొన్ని పద్ధతిలో పాటించాల్సిన అవసరం ఉంది. ఆ పద్ధతులు చూద్దాం..

ఉద్యోగం అనగానే కష్టపడాలి అనే భావన ఉంటుంది. వాస్తవానికి కష్టపడకుండా ఏదీ రాదు.. కానీ ఎప్పటికీ కష్టాన్ని మాత్రమే కాకుండా మెదడుకు కూడా పని చెబుతూ ఉండాలి. అంటే ఒక వైపు పనులు చేస్తూనే.. మరోవైపు వచ్చిన డబ్బును రెట్టింపు చేసే ఆలోచనలు చేయాలి. ఇందులో భాగంగా కొన్ని ప్రణాళికలు వేసుకోవాలి. అలా చేస్తే ఉద్యోగులు కూడా కోటేశ్వరులు కావడం పెద్ద విషయం కాదని అర్థమవుతుంది. వీటిలో ఇవి పాటించాలని ఆర్థిక నిపుణులు తెలుపుతున్నారు.

కొంతమంది జీతం రాగానే అన్ని ఖర్చులు పోను మిగిలిన దానిని సేవ్ చేస్తారు. కానీ అలా కాకుండా అత్యవసర వాటికి కేటాయించి.. ఆ తర్వాత ఒక నిర్దిష్ట మొత్తాన్ని పొదుపు చేసి.. మిగిలిన మొత్తంలోనే ఖర్చులు చేయాలి. ఇలా చేయడం వల్ల కొన్ని రోజుల వరకు డబ్బు పెరిగినట్లు తృప్తి అవుతుంది. ఆ తర్వాత ఒక పెద్ద మొత్తం తయారైన తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ కు ప్లాన్ చేయాలి.

ఇన్వెస్ట్మెంట్ చేయాలని అనుకునే వారు ఒకే దాంట్లో పెట్టుబడులు పెట్టకుండా.. వివిధ మార్గాలను ఎంచుకోవాలి. అందులో మ్యూచువల్ ఫండ్స్, ఫిక్స్డ్ డిపాజిట్లు, బాండ్స్ ఇలా ఉన్న మొత్తంలో విభజించాలి. అలా కాకుండా ఒకే దాంట్లో పెట్టుబడి పెట్టడం వల్ల నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే వీటిల్లోనూ రిస్క్ లేకుండా ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది.

చిన్న మొత్తాల్లో అయినా సరే ఎక్కువ కాలం క్రమ పద్ధతిలో పెట్టుకుంటూ పోతే వాటి రాబడి ఊహించని దాని కంటే ఎక్కువగా ఉంటుంది. అంతే కాకుండా వీటి ద్వారా నష్టం కూడా ఉండదు. వీటితోపాటు అప్పులను వెంటనే తీర్చడం వల్ల శారీరక, మానసిక శ్రమ తగ్గుతుంది. దీంతో ఆరోగ్యంగా ఉంటూ ఎక్కువ పని చేయగలుగుతారు. అందువల్ల అప్పులు లేకుండా చూసుకోవాలి.

ఉద్యోగం ప్రధాన ఆదాయం వనరు అయినప్పటికీ అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తుండాలి. నైపుణ్యాలను కొన్ని కంపెనీల్లో ప్రదర్శిస్తే సంపద కూడా పెరిగే అవకాశాలు ఉంటాయి. అయితే ఇలా అదనంగా ఆదాయం వస్తే వాటిని కొత్త పెట్టుబడుల వైపు మళ్ళించాలి. ఈ విధంగా కొన్ని రోజుల తర్వాత కోటీశ్వరులు కావడానికి పెద్ద కష్టం అనిపించదు.



## వారానికి చికెన్ ఎంత తింటే ఆరోగ్యం?

మాంసాహారాల్లో చికెన్ అత్యంత రుచికరంగా ఉంటుంది. అంతేకాకుండా తక్కువ ధరలోనే ఇది అందుబాటులో ఉండడంతో చాలామంది దీనికి ప్రిఫరెన్స్ ఇస్తారు. చికెన్తో రకరకాల పదార్థాలను తయారు చేసుకోవచ్చు. దీనిని ఎలా తయారుచేసిన అద్భుతమైన రుచి ఉండడంతో కొందరు లొట్టలు వేసుకొని మరీ తింటారు. అయితే చికెన్ తినేటప్పుడు కొన్ని విషయాలను గుర్తు పెట్టుకోవాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

సాధారణంగా వీకెండ్ రోజుల్లో ఎక్కువగా చికెన్ వండుకోవడానికి ఆసక్తి చూపుతారు. అయితే మార్కెట్లో లభించే చికెన్ ఆరోగ్యకరమైనదా? లేదా? అనేది తప్పనిసరిగా తెలుసుకోవాలి. చికెన్ తినడం వల్ల శరీరానికి అనేక రకాల ప్రోటీన్లు అందుతాయి. ఇందులో ఉండే ప్రోటీన్ కండరాల నిర్మాణం ఏర్పడడానికి ఉపయోగపడుతుంది. అలాగే హార్మోన్లు బలపడే అవకాశం ఉంది. అయితే వారానికి తగిన మోతాదులో మాత్రమే చికెన్ తీసుకోవాలని.. అంతకంటే ఎక్కువ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఉంటాయని అంటున్నారు.

కొందరు ఆరోగ్య నిపుణులు తెలుపుతున్న ప్రకారం వారానికి 300 గ్రాముల చికెన్ తీసుకుంటే ఆరోగ్యకరమని.. అంతకుమించితే ఆరోగ్య పరిస్థితి మారుతుందని అంటున్నారు. చికెన్ ఎక్కువగా తినడం వల్ల శరీరంలోకి అధికంగా కొవ్వు వెళ్లి శాలరీలు పెరిగే అవకాశం ఉంటుంది. ఇవి శరీరానికి అవసరమైన వాటికంటే ఎక్కువగా తయారుచేసి ఇబ్బంది పెడతాయి. అంతేకాకుండా చికెన్ ఎక్కువగా తినడం వల్ల అధిక ఉష్ణోగ్రతతో డిహైడ్రేషన్కు గురయ్యే ప్రమాదముంది. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు చికెన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.

అయితే చికెన్ ఎంత పరిమాణంలో తీసుకున్నామన్న దానితోపాటు ఎలాంటి చికెన్ తింటున్నాం అన్నది కూడా చాలా అవసరమే అని అంటున్నారు. ఎందుకంటే కొందరు చికెన్ అనగానే లెగ్ పీస్ కు ప్రాధాన్యత ఇస్తారు. అలాకాకుండా బ్రెస్ట్ పీస్ కు ఎక్కువగా అంటున్నారు. ఎందుకంటే బ్రెస్ట్ పీస్ లో కంటే లెగ్ పీస్ లో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ భాగాన్ని వినకపోవడమే మంచిదని అంటున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 04.09.2026
www.mudranews.in | @mudranews



### పుచ్చకాయ



పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరానికి ద్రవాలను అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ కేలరీలతో కూడిన పండుగా దీనిని ఆహారంలో చేర్చుకోవచ్చు.

# ఉప్పల్ భగాయత్, నాచారం సబ్‌స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు

**పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వసతుల బలోపేతం**

**వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరానే లక్ష్యం**



**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** నగరంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవసను మరింత బలోపేతం చేసేందుకు టీజీఎస్పీడీసీఎల్ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఉప్పల్ భగాయత్, నాచారం 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచి అందుబాటులోకి తీసుకొచ్చారు.చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్స్), మెద్చల్ జోన్ పి.వి. రమేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) సమక్షంలో సామర్థ్య పెంపు పనులను ప్రారంభించారు. ఈ అప్‌గ్రేడేషన్ ద్వారా ఆయా ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు సరఫరాలో అంతరాయాలను తగ్గించే అవకాశం ఏర్పడింది.ఉప్పల్ భగాయత్‌లో 5 నుంచి 8 ఎంవీఏకుఉప్పల్ సబ్ డివిజన్ పరిధిలోని ఉప్పల్ భగాయత్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 5 ఎంవీఏ నుంచి 8 ఎంవీఏకు పెంచారు. దీంతో ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ వినియోగ అవసరాలను మెరుగ్గా తీర్చేందుకు అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా కొత్త నివాస ప్రాంతాలు, వాణిజ్య కార్యకలాపాల కారణంగా భవిష్యత్తులో పెరగనున్న లోడ్‌ను కూడా నిర్వహించేందుకు ఈ సామర్థ్య పెంపు ఉపయోగపడనుంది.నాచారంలో 8 నుంచి 12.5 ఎంవీఏకుహబ్సిగూడ డివిజన్ పరిధిలోని నాచారం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 8 ఎంవీఏ నుంచి 12.5 ఎంవీఏకు పెంచారు. దీంతో సబ్‌స్టేషన్‌పై పెరుగుతున్న లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు భవిష్యత్తులో పెరగనున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సిద్ధం చేసినట్లవుతుంది. ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక భారం తగ్గడంతో సరఫరా నాణ్యత మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.మౌలిక వసతుల బలోపేతానికి ప్రాధాన్యంరాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వినియోగదా రులకు నాణ్యమైన, విశ్వసనీయ, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా సామర్థ్య పెంపు, ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఫిర్యాదులపై వేగంగా స్పందించాలివిద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ సిబ్బందికి సూచించారు. ఫీల్డ్ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. వినియోగదారుల ఫిర్యాదులను సమయపాలనతో పరిష్కరించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.వినాయక చవితికి ప్రత్యేక అప్రమత్తతఈ నెల 14న జరగనున్న వినాయక చవితి, గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు ఆదేశించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.శోభాయాత్రలు, నిమజ్జన సమయంలో విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాల సమీపంలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.పండుగల సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా, ప్రజల భద్రత, వేగవంతమైన సేవలు, సమర్థవంతమైన సమన్వయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు స్పష్టం చేశారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ**



**ముద్ర, నారాయణపేట, సెప్టెంబర్ 3:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక గురువారం పరిశీలించారు. అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులతో కలిసి గోడౌన్‌లోని ఈవీఎంల భద్రత, నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు.కలెక్టర్‌తో పాటు రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీవో రమేష్, నారాయణపేట తహసీల్దార్ అమరేందర్, మున్సిపల్ కమిషనర్ తదితరులు గోడౌన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు, రికార్డులను అధికారులు పరిశీలించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవరావు చౌదరి పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ పరిశీలన నిర్వహించారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన



**ముద్ర, శేరిలింగంపల్లి:** రాబోయే వినాయక చవితి నవరాత్రుల ముగింపు నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకుని నెక్నాంపూర్ బేబీ పాండ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజన, ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి, ఐఏఎస్‌లతో కలిసి గురువారం ఉన్నతాధికారుల బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసింది.ఈ తనిఖీల్లో అడిషనల్ కమిషనర్ (శానిటేషన్), శేరిలింగంపల్లి జోన్ సూపర్‌ఇంటెండింగ్ ఇంజనీర్, నార్సింగి డిప్యూటీ కమిషనర్ మరియు నార్సింగి సర్కిల్ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.నిమజ్జన ఏర్పాట్లన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. నిమజ్జన ఘాట్ల వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా మరియు హైమాస్ట్ లైట్లను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలనీ స్పష్టం చేశారు. నిమజ్జన ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీసులతో కలిసి ముందస్తు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు.నెక్నాంపూర్ చెరువు తనిఖీ అనంతరం కమిషనర్ బృందం మణికొండ (వార్డు 127) లోని చిత్రపురి వద్ద గల మోడల్ రోడ్డును సందర్శించింది. అక్కడ కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను మరియు రోడ్డు నిర్వహణ పనులను సమీక్షించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, రోడ్లపై గుంతలు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## సమాజ సేవలో 'ఎడుఫే–సేతు

## విద్యా సాధికారతల దిశగా ముందడుగు




**ముద్ర, కూకట్‌పల్లి :** విద్య, సాధికారత, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవలు అందించడమే లక్ష్యంగా అంజలి పీచార తన స్వచ్ఛంద సేవకుల బృందంతో కలిసి 'ఎడుఫే – సేతు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సహాయం అవసరమైన వ్యక్తులు, విద్యాసంస్థలను దాతలతో అనుసంధానించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం.డిజిటల్ విద్యకు ప్రాధాన్యంగత కొన్నేళ్లుగా సేతు ప్రాజెక్ట్ కింద పలు శిశు మందిర్ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ సమీపంలోని దిండిగుల్ పాఠశాలకు కంప్యూటర్లు అందించగా, తాజాగా సిద్దిపేట జిల్లా చిన్నగుమ్మడవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తూ డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు ఈ సంస్థ కృషి చేస్తోంది.దివ్యాంగులకుచేయూత భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ (హైదరాబాద్) సహకారంతో శారీరక వైకల్యం ఉన్నవారికి కృత్రిమ అవయవాలను అందిస్తూ వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు.అట్లాంటా వైద్యుల ప్రశంసలుఅంజలి చేపట్టిన అవుట్‌రీచ్ వీడియో సందేశాలకు అమెరికాలోని అట్లాంటా వైద్యుల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు విదేశీ దాతలు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ కార్యదర్శి డాక్టర్ నీలిమ రావు పీచార, ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ తీర్చేదాకా వదిలిపెట్టం




**ముద్ర ప్రతినిధి, తాండూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బాకీ పడిందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం పెద్దేముల్, తాండూర్ మండలాల్లో నిర్వహించిన రైతు సదస్సులకు పైలెట్ రోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాలకు వందలాది మంది రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ . ప్రజల గొంతును అణచివేయాలని చూసినా బీఆర్ఎస్ వెనక్కి తగ్గదనీ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని, బి ఆర్ ఎస్ పార్టీ, కెసిఆర్, కేటీఆర్ మనకు అండగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు మండలాల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూసాపేటలో రోడ్డు విస్తరణ

**బండి రమేష్‌ను కలిసిన చిరు వ్యాపారులు**



**ముద్ర, కూకట్‌పల్లి :**స్థానిక మూసాపేట డివిజన్‌లోని చిత్తారమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటోందని తోపుడు బండ్ల కార్మికులు, చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తమ పరిస్థితి ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందని వారు పేర్కొన్నారు.ఈ క్రమంలో గురువారం చిరు వ్యాపారులు, కార్మికులు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్‌ను కలిసి తమ సమస్యలనువిన్నవించుకున్నారు. రోడ్డు విస్తరణ వల్ల ఉపాధి కోల్పోతున్న తమకు ప్రభుత్వం, అధికారుల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించి న్యాయం చేయాలని కోరారు.బాధితుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన బండి రమేష్.. వెంటనే ఈ అంశాన్ని సంబంధిత జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన ప్రత్యామ్నాయ వసతులు కల్పించేలా తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ–బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బి–బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, నాయకులు బాలరాజు, చును పాషా, గోవింద గౌడ్, రమణ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బిసి స్మశాన వాటికకు మౌలిక సదుపాయాలు కల్పించండి

**ముద్ర ప్రతినిధి, తాండూర్:** తాండూర్ పట్టణంలోని బీసీ స్మశాన వాటికకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తాండూర్ పట్టణ బిజెపి కౌన్సిలర్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రధాన కూడలి వద్ద గల బీసీ స్మశాన వాటికను యుద్ధ ప్రాతిపదికన చెత్తను తీసివేసి, ఇంటర్నల్ రోడ్లు, కాంపౌండ్ వాల్, డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయాలని తాండూర్ పట్టణ బిజెపి కౌన్సిలర్లు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్రెడ్డితో కలసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజబాల్ రెడ్డి కి తాండూరు బిజెపి ఫ్లోర్ లీడర్ 28వ వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశం 23వ వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్ 33వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 22ఏ నిషేధిత జాబితా నుంచి పేదల భూములను తొలగించాలి

**ఇందిరాపార్క్ వద్ద 5, 6 తేదీల్లో బీజేపీ ఎంపీల దీక్ష**

**రేవంత్ సర్కారుపై తీవ్ర విమర్శలు చేసిన బీజేపీ నేతలు**



**ముద్ర, హైదరాబాద్:** ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చినా భూ సమస్యలు పరిష్కారం కాకపోగా, కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని బీజేపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మల్కాజిగిరి మినీ ఇండియాగా మారిందని, వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది కాలనీలు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లాయని ఆరోపించారు. పి అండ్ టీ కాలనీ, మహేంద్రహిల్స్ వంటి ప్రాంతాలను సైతం 22ఏ పరిధిలో చేర్చడంతో ప్రజలు తమ ఇళ్లను, భూములను విక్రయించుకోలేకపోతున్నారని, బ్యాంకు రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 22ఏ నిబంధనను పూర్తిగా రద్దు చేయాలని తాము కోరడం లేదని, పేదలు ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లు, భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. తప్పులు అధికారుల వల్ల జరిగితే వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిర్ణయం వల్ల సమస్య ఏర్పడితే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.భూ సమస్యల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 లక్షల మంది బాధితులు ఉన్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేధిత జాబితాపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమస్యపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సెప్టెంబర్ 5, 6 తేదీల్లో ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఎంపీలు దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5న ఉదయం 10 గంటలలోగా బాధితులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి దీక్షకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ పోలీసులకు ఉచిత వైద్య పరీక్షలు

**యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పల్మనాలజీ, వాస్క్యులర్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్**

**1,000 మందికి పైగా పోలీసు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు**



**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు తోడ్పాటునందించే ఉద్దేశంతో యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత పల్మనాలజీ, వాస్క్యులర్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (SCSC), సైబరాబాద్ పోలీస్, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 1,000 మందికి పైగా ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొని ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య నిపుణుల సలహాలు పొందారు.ట్రాఫిక్ పోలీసులకు శ్వాసకోశ, రక్తనాళాల ఆరోగ్యానికి సంబంధించిన ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఆరోగ్య సూచనలు, మార్గదర్శకాలను వైద్య నిపుణులు అందించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తీవ్రమైన సమస్యలుగా మారకముందే తగిన చికిత్స తీసుకోవచ్చని వైద్యులు సూచించారు.కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్, ఎస్‌సీఎస్‌సీ చైర్మన్ డా. ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ప్రతిరోజూ వివిధ వాతావరణ పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ప్రివెంటివ్ హెల్త్‌కేర్, ముందస్తు వ్యాధి నిర్ధారణపై అవగాహన కల్పించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. జి.ఎస్. రావు మాట్లాడుతూ.. ట్రాఫిక్ పోలీసులు నిరంతరం రోడ్లపై విధులు నిర్వహిస్తున్నందున వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులు, రక్తనాళాలకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తిస్తే సకాలంలో చికిత్స అందించవచ్చని తెలిపారు. పోలీసు సిబ్బందిలో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు అవసరమైన పరీక్షలు, వైద్యుల సలహాలు అందించేందుకు ఈ శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## జాతీయ వాటర్ పోలో ఛాంపియన్‌షిప్‌కు తెలంగాణ జట్టు

**క్రీడాకారులకు 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ కిట్ల పంపిణీ**

**కెప్టెన్‌గా లింగమనేని అనిరుధ్ ఎంపిక**




**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** 52వ జూనియర్ జాతీయ జల క్రీడల ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టు పాల్గొననుంది. ఈ నెల 7 నుంచి 12 వరకు ఇండోర్‌లోని పిప్లియహానా స్క్వేర్, సెక్టార్–ఎఫ్ రింగ్ రోడ్‌లోని ఐడీఏ అంతర్జాతీయ స్విమ్మింగ్ పూల్‌లో పోటీలు జరగనున్నాయి.జాతీయ పోటీలకు సిద్ధమైన తెలంగాణ జట్టు క్రీడాకారులకు గురువారం గచ్చిబౌలి ఆక్వాటిక్ స్టేడియంలో టీషర్ట్‌లు, వాటర్ పోలో కిట్లను అందజేశారు. ఈ క్రీడా కిట్‌ను 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసింది. తెలంగాణ వాటర్ పోలో జట్టు కెప్టెన్‌గా లింగమనేని అనిరుధ్ ఎంపికయ్యారు.11వ తెలంగాణ జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాటర్ పోలో ఛాంపియన్‌షిప్‌లో నిర్వహించిన ఎంపిక ట్రయల్స్ ద్వారా జాతీయ పోటీలకు తెలంగాణ జట్టును ఎంపిక చేశారు.కార్యక్రమంలో తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. చంద్రశేఖర రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. ఉమేష్, కోశాధికారి టి. కృష్ణమూర్తి, 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ ఎండీ ఎల్.ఎం. శంకర్, టీమ్ మేనేజర్ టి. కిరణ్‌కుమార్, వాటర్ పోలో కోచ్ సయ్యద్ ముఖ్తర్ అహ్మద్, తాలా బాబు పాల్గొన్నారు.జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 4.09.2026
www.mudranews.in | @mudranews



## బొప్పాయితో లాభాలు ఎన్నో

బొప్పాయిలో విటమిన్ C, విటమిన్ Aకు సంబంధించిన కెరోటినాయిడ్లు, పీచు వంటి పోషకాలు ఉంటాయి. జీర్ణక్రియకు పీచు ఉపయోగ పడుతుంది. అందువల్ల పరిమిత మోతాదులో బొప్పాయిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు.



## రేవంత్ రెడ్డి పాలనలోనే అభివృద్ధి..

### కాంగ్రెస్‌కు కాదు రేవంత్‌కే నా సపోర్ట్: ఓవైసీ

**ముద్ర, హైదరాబాద్ :** హైదరాబాద్ లో నల్లగొండ ఎక్స్ రోడ్ నుండి సంతోష్‌నగర్ ఓవైసీ జంక్షన్ వరకు రూ.620 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మించిన సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో సంతోష్ నగర్, డిఆర్ డిఓ మార్గాల్లో ప్రయాణించే పాతబస్తీ ప్రజలకు సుదీర్ఘకాలంగా వేధిస్తున్న తీవ్ర ట్రాఫిక్ కష్టాలు తీరాయని పేర్కొన్నారు.

**గత ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు.. రేవంత్ రెడ్డి పూర్తి చేశారు**

ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ (BRS) హయాంలో ఈ ఫ్లైఓవర్ కు శంకుస్థాపన చేసినప్పటికీ, పనులు పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. తాము అనేకసార్లు బడ్జెట్ కేటాయించాలని విన్నవించినా పట్టించుకోలేదని, కాంట్రాక్టర్ ను ఇక్కడ పని ఆపేసి వేరే చోటికి వెళ్లమని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ. 620 కోట్లు కేటాయించి, వేగవంతంగా పనులు పూర్తి చేయించారని సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**జెబిఎస్ – ఫలక్‌నూమా మెట్రో త్వరలోనే పూర్తి**

గతంలో ఆగిపోయిన జూబ్లీ బస్ స్టేషన్ (JBS) నుండి ఫలక్ నూమా వరకు మెట్రో విస్తరణ ప్రాజెక్టుపై స్పందిస్తూ, "రేవంత్ రెడ్డి సీఎం కాకముందే ఫలక్ నూమా ప్రజలకు ఒక మాట ఇచ్చారు. సీఎం అయ్యాక అసద్ భాయ్, నేను ఇద్దరం కలిసి మెట్రో రైలులో కూర్చుని ఫలక్ నూమాకు ప్రయాణిస్తామని చెప్పారు. ఆ మాటను ఆయన తప్పకుండా నెరవేరుస్తారు" అని ఓవైసీ ధీమా వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డికి సపోర్ట్.. కాంగ్రెస్‌కు కాదు**

సభలో ఉన్న కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులకు స్పష్టంగా చెప్తున్నా.. నేను రేవంత్ రెడ్డికి సపోర్ట్ చేస్తున్నా, కాంగ్రెస్ పార్టీకి కాదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ , తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి" అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన సొంత స్టైల్ లోనే పాలనను ముందుకు తీసుకెళ్లాలని సూచిస్తూ, అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.

## 562 మంది ఎక్సైజ్ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు



**ముద్ర, హైదరాబాద్:** ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న 562 మంది AES, CI, SI అధికారులకు బదిలీలు, పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంపై ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు టి. లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చాలాకాలంగా బదిలీలు, పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయం ఉపశమనం కలిగించిందన్నారు. ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, విధి నిర్వహణలో మరింత ఉత్సాహంతో పనిచేస్తారని పేర్కొన్నారు.

## బీసీ నేత గీకురు రవీందర్ కన్నుమూత..

** రవీందర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్*



**ముద్ర చిగురు మామిడి:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గీకురు రవీందర్ అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. ఆయన మరణం కరీంనగర్ జిల్లా రాజకీయ రంగంతోపాటు బహుజన లోకానికి తీరని లోటును మిగిల్చింది.చిగురుమామిడి మండలంలో తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఏకైక నాయకుడిగా గీకురు రవీందర్ గుర్తింపు పొందారు.ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రభుత్వ ఉద్యోగమైన కానిస్టేబుల్ పోస్టుకు సైతం రాజీనామా చేసి, ఉద్యమ పథంలో దూకారు.నమ్మిన సిద్ధాంతం కోసం, తెలంగాణ సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప బీసీ బిడ్డగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు.ప్రజా సేవకుడిగా ఆయన ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమని,రెండుసార్లు చిగురుమామిడి సర్పంచ్‌గా, సింగిల్ విండో డైరెక్టర్‌గా, జెడ్పీటీసీగా, జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) మండల అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బహుజనుల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.గీకురు రవీందర్ వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. కొంతకాలం క్రితం రవీందర్ భార్య అనారోగ్యంతో మరణించారు. భార్యను కోల్పోయిన దుఃఖంలోనూ, ఇద్దరు కూతుర్ల భవిష్యత్తు కోసం ఆలోచిస్తూనే ఆయన ప్రజా జీవితాన్ని వీడలేదు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, బహుజన సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

తెలంగాణ మలిదశ ఉద్యమానికి,బహుజన సంక్షేమానికి తన జీవితాన్ని ధారపోసిన గీకురు రవీందర్ అకాల మరణంతో ఆయన ఇద్దరు కుమార్తెలు పూర్తిగా అనాథలుగా మారారు. గతంలోనే తల్లిని కోల్పోయిన ఆ పిల్లలు, ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయి తీవ్ర దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తెలంగాణ ప్రభుత్వం,జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించి బాధ్యత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల మాజీజడ్పీటీసీ గీకురు రవీందర్ మృతి పట్ల రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.గీకురు రవీందర్ మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ గుర్రాల మల్లేశం ముదిరాజ్,డిసిసి కార్యదర్శి సాంబారి బాబు,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర పల్లె సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం, పలు గ్రామాల సర్పంచులు,నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిరసన



**ముద్ర, కరీంనగర్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వెయ్యి రోజులు గడిచి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలకు వారికి అండగా నిలిచేందుకు వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన దృష్ట్యా నేడు మూడవ రోజు భారత రిజిస్ట్రేషన్ 22a సెక్షన్ ప్రకారం కరీంనగర్ జిల్లాలోని రేకుర్తి సీతారాంపూర్ కొత్తపెల్లి చింతకుంట లో సుమారు 6000 ఎకరాలను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రేకుర్తి చౌరస్తా వద్ద భూబాధితులు, రైతులతో కలిసి. ధర్నా చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ హాజరై.. నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా స్థానిక కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం భూబాధితులు రైతులు, స్థానిక ప్రజలతో కలిసి చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత కేవలం రాష్ట్రం సాధించడమే కాదు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి అండగా నిలవడం కోసమే బిఆర్ఎస్ పార్టీ ఉందన్నారు.

భారత రిజిస్ట్రేషన్ యాక్ట్ 22a 1908 రూపొందించబ డ్డదని అయితే సుమారు 115 ఏళ్లుగా ఎలాంటి ఇబ్బందులు లేని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం దోచుకోవాలనే ఉద్దేశంతోనే పట్టా భూముల ను 22a నిషేదిత జాబితాలో చేర్చారని.. దీని ద్వారా పేద ప్రజలు వారి పిల్లల విద్య కోసం కానీ వివాహం కోసం కానీ భూములను అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి నెలకొందని ఈ దుస్థితికి కారణం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని దుయబట్టారు వెంటనే నిషేధిత జాబితాల నుంచి తొలగించాలని ఇదే వేదిక లాగానే అసెంబ్లీలో కూడా ఈ విషయంపై ప్రభుత్వాన్నీ నిలదీస్తామని హెచ్చరించారు

ఇక రైతుల బాధ వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు.. కెసిఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లను అందించి బీడు భూములను పంట పొలాలుగా మార్చి సస్యశ్యామలం చేశామని పదేళ్లపాటు ప్రజలకు ఏ లోటు లేకుండా కాపాడుకున్న ఘనత కేసిఆర్ ప్రభుత్వందని కొనియాడారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఒక అబద్ధపు ప్రచారాన్ని లేవనె త్తి సస్యశ్యామలంగా ఉన్న పంట పొలాలకు నీరందకుండా చేసి రైతులను కష్టాలపాలు చేసిందని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా నీటిని రైతులకు అందిస్తే కేవలం కేసీఆర్ కు పేరు వస్తుందని రాజకీయ దురుద్దేశంతో మాత్రమే నీటిని నిలిపి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంతు పాలనలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరని వారన్నారు.. రైతులకు ఎరువులు లేక పంట పండించడం భారంగా మారిందన్నారు. నిరక్షరాస్య రైతులకు యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవడం తెలవక ఇబ్బందులు పడుతున్నారని అసలు యూరియానే లేదని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఆటో డ్రైవర్ కు ఫోన్ చేసి చెబితేనే యూరియా బస్తా ఇంటికి వచ్చేదని కానీ, నేడు యూరియా కరువైం దన్నారు. రైతులకు రైతు బీమా వేయాలని రైతుబంధును అందించాలని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఐదవ తేదీన విద్యార్థుల కు మద్దతుగా ఫీజు రియంబర్స్మెంట్ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారని.. వారికి మద్దతుగా వేలాదిమంది విద్యార్థులు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ తో పాటు..మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి– కృష్ణ గౌడ్, కరీంనగర్ రూరల్ కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు.. పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్లు గుగ్గిల జయశ్రీ, నలువాల పుష్పలత– రవీందర్ యూసుఫ్, జమ్ము, అలీ,గడ్డి ప్రదీప్, బావుపేట సర్పంచ్ పెంచాల ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి, నాయకులు సౌకత్ అలీ, సుంకిశాల సంపత్ రావు,సాబీర్ పాషా, గంగాధర చందు,మంద రాజమల్లు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ కార్పొరేటర్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు..రైతులు స్థానిక డివిజన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: విజయలక్ష్మి

**ముద్ర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్‌గా, క్యాబినెట్ మంత్రి హోదాలో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ప్రజా సంక్షేమం, తెలంగాణ సమగ్రాభివృద్ధికి అంకితభావం తో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భం గా సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్‌తో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్గానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్, కేటీఆర్‌పై వైద్యుల అంజన్ కుమార్ తీవ్ర విమర్శలు



కరీంనగర్: కరీంనగర్ డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీఆర్ఎస్ విడుదల చేసిన చార్జ్‌షీట్ వాస్తవాల ఆధారంగా లేదని, అది కేవలం అబద్ధాలతో కూడిన రాజకీయ పత్రం అని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. వీటిపై ప్రజలకు బీఆర్ఎస్ నేతలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని ఆరోపించిన అంజన్ కుమార్, ప్రజలు ఆ పార్టీని తిరస్కరించినా నేతల్లో మార్పు రాలేదన్నారు.

ఫామ్‌హౌస్‌కే పరిమితమైన ప్రతిపక్ష నాయకత్వం అంటూ ఎద్దేవా చేస్తూ, బీఆర్ఎస్‌కు బదులుగా 'ఫామ్‌హౌస్ రెస్ట్ సమితి' అని పేరు పెట్టుకోవాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గత పాలనలో జరిగిన అంశాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు ఇమ్రాన్, కంకణాల అనిల్, పహాడ్ ఇమ్రాన్ ఘని, శ్రీనివాస్, ఖదీర్, ప్రశాంత్ గౌడ్, పాందుర్ల విజయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంకు బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరమేంటి?

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**ముద్ర, కరీంనగర్ :** మంత్రి పదవి నుంచి కొండా సురేఖ బర్తరఫ్ ఆమె స్వయం కృతాపరాధమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అనేక అవకాశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. "కుటుంబ సభ్యులను కొండా సురేఖ అదుపులో పెట్టుకోలేకపోయారు. ఈ విషయంలో ఆమె విఫలమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి పై పదేపదే విమర్శలు చేసి ప్రభుత్వాన్ని, పార్టీని బలహీనపర్చే ప్రయత్నం చేశారు. కొండా సురేఖ వ్యవహార శైలిని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమగ్రంగా పరిశీలించారు. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించవద్దనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారని కొండా సురేఖ అబద్ధాలు చెబుతున్నారు. సీఎంకు ఆ అవసరమేంటి?ఆమెకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేదు. పదే పదే తప్పులు చేశారు. ముఖ్యమంత్రిపై కుటుంబసభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తుంటే కనీసం వారించలేదు. గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సీఎం సర్దుకుపోయారు. ఇప్పుడు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడినా సీఎం ఎక్కడా బయటపడలేదు. సోనియా, రాహుల్‌పై గౌరవముంటే కాంగ్రెస్‌ను బలహీనపర్చే పనులు ఎందుకు చేశారు? కొండా సురేఖతో పాటు సీనియర్ నేత చిన్నారెడ్డిని కూడా పదవి నుంచి తప్పించారు. సీఎంకు చిన్నారెడ్డి చాలా ఇష్టమైన నాయకుడు. కానీ పార్టీకి నష్టం కలిగిస్తే ఎవరైనా ఒక్కటేనని సీఎం రేవంత్ భావించారు. పార్టీ, ప్రభుత్వాన్ని బలహీనపర్చే చర్యలను ఉపేక్షించబోమని అధిష్ఠానం స్పష్టం చేసింది" అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ముద్ర, కరీంనగర్:** అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్, అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్, అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలతో పాటు వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్, మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా మనసుకు ప్రశాంతతతో పాటు సుఖసంతోషాలు కలుగుతాయని అన్నారు. దేశవ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. ద్వాపర యుగంలో మధురానగరంలోని కంసుడి కారాగారంలో దేవకీ, వసుదేవులకు అష్టమ గర్భంగా శ్రీకృష్ణుడు అవత రించారని, లోకకల్యాణం కోసం అర్ధరాత్రి సమయంలో భూమిపై జన్మించారని వివరించారు.

జన్మాష్టమి సందర్భం గా ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు నిర్వహిం చడంతో పాటు బాలకృష్ణుడికి ఇష్టమైన వెన్న, పాలమీగడ, పెరుగు తదితరాలను నైవేద్యంగా సమర్పిస్తారని చెప్పారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు శ్రీకృష్ణుడి వేషధారణ పోటీ లు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ మహాత్మ్యం, శ్రీకృష్ణ లీలలపై నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. కార్యక్రమం లో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 04.09.2026
www.mudranews.in | @mudranews



**అరటి పండు**

అరటి పండులో పొటాషియం, విటమిన్ B6, పీచు వంటి పోషకాలు ఉంటాయి. శారీరక శ్రమ చేసే వారికి ఇది సులభంగా తీసుకోగల పండుగా ఉపయోగపడుతుంది. స్నాక్స్ సమయంలో అరటిపండును తీసుకోవచ్చు.



# ఉచిత శిక్షణతో పేద యువతకు బాసట

**మంత్రి పొంగులేటి**

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 3 :** పోలీస్ కొలువులు సాధించడమే లక్ష్యంగా కష్టపడి చదివి, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభ్యర్థులకు పిలుపునిచ్చారు. రామకృష్ణ ఫంక్షన్ హాల్లో పీఎస్ఆర్ ట్రస్ట్, రైట్ చాయిస్ అకాడమీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వయంకృషితో సాధించిన విజయమే మనిషికి నిజమైన తృప్తిని, శాశ్వత గౌరవాన్ని ఇస్తుందన్నారు. కష్టపడకుండా లభించే ఏదీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఉద్యోగాలు సాధించిన తర్వాత తమ వద్దకు వచ్చే బాధితులను, పేదలను ప్రేమాభిమానాలతో గౌరవించి న్యాయం చేయాలని సూచించారు. ఉచిత శిక్షణకు సుమారు 2,300 మంది నమోదు చేసుకోగా, వారందరికీ నిపుణులైన ఫ్యాకల్టీతో బోధన, స్టడీ మెటీరియల్‌తో పాటు సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే 60 రోజుల కాలాన్ని అభ్యర్థులు క్రమశిక్షణతో ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి సబ్జెక్ట్ పరిజ్ఞానంతో పాటు సరైన మానసిక దృక్పథం (మైండ్‌సెట్) అత్యంత కీలకమని పేర్కొన్నారు. గెలుపులో 90 శాతం పాత్ర మైండ్‌సెట్‌దేనని స్పష్టం చేశారు. పేదరికం, మాధ్యమం, ఇతర ప్రతికూలతలను పక్కనపెట్టి ఆత్మవిశ్వాసం, పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతమవుతుందని అభ్యర్థుల్లో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డీసీపీ రామానుజం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎదులాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ పొకబతిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకన్‌గూడెం నుంచి కూసుమంచి వరకు కాంగ్రెస్ శ్రేణులు 1,000 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించాయి. రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓపెన్ టాప్ జీపులో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. అనంతరం కూసుమంచి ప్రధాన సెంటర్‌లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలోని 3,475 రోజుల్లో ప్రజలకు చేసిందేమీ లేదని, అసలు దొర ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూ సంక్షేమాన్ని పేదల గడపకు చేర్చామని తెలిపారు. పాలేరు నియోజకవర్గానికి రూ. కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, భవిష్యత్తులోనూ ఇక్కడ మళ్లీ గెలిచేది, నిలిచేది కాంగ్రెస్సేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులను దగా చేసిన కాంగ్రెస్

**మాజీ మంత్రి పువ్వాడ**

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 3 :** అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోయచెలక, కొణిజర్ల లలో నిర్వహించిన రైతు సదస్సు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 41 వేల కోట్ల మేర పూర్తి రుణమాఫీ చేస్తామని చెప్పి, చివరకు కేవలం 18,700 కోట్లతో సరి పెట్టారని మండిపడ్డారు. రూ. 2 లక్షల లోపు అప్పులున్న ప్రతీ రైతుకు రుణమాఫీ వర్తింప జేయకుండా అనేక నిబంధనలు పెట్టి ముప్పావు వంతు మంది రైతులకు మొండిచెయ్యి చూపారని విమర్శించారు. ప్రభుత్వం చెప్పిన మాటలు నమ్మి బయట వడ్డీలకు తెచ్చి బ్యాంకుల్లో జమ చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర దక్కడం లేదని, ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత కూడా సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ నుండి సకాలంలో డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును ప్రశ్నించిన రైతులు, నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయాన్ని పండుగలా చేసిన రోజులను గుర్తు చేసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను రైతాంగం గమనిస్తోందని, తగిన సమయంలో ఖచ్చితంగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉండి పోరాటాలు కొనసాగిస్తుందని ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.



**ఖమ్మంలో ముగ్గురు మంత్రుల దోపిడీ పాలన**

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, భూములు, ఇసుక, మట్టి దోపిడీకి పాల్పడుతున్నారని పువ్వాడ తీవ్రంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విచ్చలవిడిగా సహజ వనరులను కొల్లగొడుతోందని, ఈ దోపిడీ పాలనపై ప్రజలు తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ సమావేశాల్లో ఆయన మాట్లాడారు రైతాంగానికి కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. జిల్లా రాజకీయాల్లో తన పేరు లేకుండా చేయడమే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏకైక లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పాలకుల జల దోపిడీకి సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు భారీగా కృష్ణా జలాలు తరలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టులను, నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం




**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజా పాలన 1000 రోజుల సంబరాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. యాదాద్రి డీసీసీ అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం గత 1000 రోజులుగా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాల ద్వారా రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం అందుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**ముద్ర, దేవరకొండ:** సంస్కృతి స్కూల్ ఆవరణలో శ్రీ కృష్ణాష్టమి పండుగ వేడుకలను అత్యంత ఘనంగా, కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంస్కృతి స్కూల్ డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి, ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే ఘట్టం అందరినీ ఆకట్టుకున్నాయి.

**సాయి చైతన్య పాఠశాలలో ..**

**ముద్ర, మోత్కూర్:** మోత్కూర్ మండల కేంద్రంలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి రవీందర్ రెడ్డి, కరస్పాండెంట్ బి కవిత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎన్ సైదులు, ఎండిపాష , వసిమా, లక్ష్మి, నవనీత, నికిత, వసంత పాల్గొన్నారు.



**పాలడుగు గ్రామంలో..**

**ముద్ర, మోత్కూర్:** మండలంలోని పాలడుగు గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ వెంకటగిరి, గొర్ల నరేందర్, రాములు, విజయ, ప్రశాంతి, స్వాతి, రాజేశ్వరి, శివలీల తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఉపసంహరించుకోవాలి

**కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం**

**ముద్ర, బీబీనగర్ :** కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం పోచంపల్లి చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, బీబీనగర్ పి ఏ సి ఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇప్పటికైనా కేటీఆర్ ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. కేటీఆర్ విలాసమంతైన జీవితం గడుపుతున్నాడు అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యమేనని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ బుద్ధి మారాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కెసిఆర్ ప్రతి పక్ష హోదాలో ఉండి కొన్ని కోట్ల ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తూ అసెంబ్లీ కి రాకపోవటం సిగ్గు అని ఇకనైనా దొర అహంకార పూరిత ధోరణి విడనాడి అసెంబ్లీ కి రావాలని లేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లు పంజాల వెంకటేష్ గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, పట్టణ అధ్యక్షులు టంటం రఘు, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ్ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమ శివ, ఉప్పలంచి శ్రీకాంత్, గోపి నాయక్, తాళ్ల శ్రీనివాస్, బెండ ప్రవీణ్, నాగరాజు, రామకృష్ణ రెడ్డి, ఎండీ మోహిన్, కాసుల మహేష్, కాసుల సాయి, కట్ట వినోద్, సుదర్శన్, శ్రీశైలం పాల్గొన్నారు.



## ఎస్సీలకు అస్సైండు భూములను పట్టా భూములుగా మార్చాలి



**ముద్ర, మోత్కూర్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ పిలుపు మేరకు జిల్లాలో ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన మోత్కూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అభయస్తం పథకాన్ని అమలు పరచడానికి ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పాలక ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నాడు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాంపాక రాములు జిల్లా కార్యదర్శి పల్లె నవీన్ మాదిగ మోత్కూర్ మండల ఇంచార్జ్ కూరెళ్ల సైదులు సమావేశ అనంతరం మోత్కూర్ ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది మోత్కూరు టౌన్ అధ్యక్షులుగా కూరెళ్ళ కిరణ్ మాదిగ, అధికార ప్రతినిధి చెడిపల్లి యాదగిరి, ఉపాధ్యక్షులు మెంట రాజు, కూరెళ్ళ నవీన్, ప్రధాన కార్యదర్శి మెంట స్వామి కార్యదర్శి కర్నే రమేష్, సహాయ కార్యదర్శి కూరేళ్ల నరేష్, కూరేళ్ల మహేష్, సచార కార్యదర్శి బాకీ నరేష్, పల్లె ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు వెంట బిక్షం, ముత్తయ్య,మేడి అచ్యుతం, కూరెళ్ల ప్రభాకర్, కూరెళ్ళ శ్రీను, బాకీ కిరణ్, కూరెళ్ళ రాములు, బుషిపాక బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు

## దాచారం గ్రామ అభివృద్ధికి సహకరించండి

**-ఎమ్మెల్యే మందుల సామేల్ కు వినతి**



**ముద్ర, మోత్కూర్:** దాచారం గ్రామ అభివృద్ధికి సహకరించాలని దాచారం గ్రామ వార్డు సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ను గురువారం మోత్కూర్ మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి దాచారం గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి దాచారం గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఎడమ శ్రీనివాస్ రెడ్డి, మారుపాకల నరేష్, అండెం లక్మి వెంకటరెడ్డి, సూరారం పరశు రాములు , సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడు చిన్న పిచ్చిరెడ్డి,మాజీ ఆర్మీ జవాన్ అండెం రాంరెడ్డి, మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల లింగయ్య, మాజీ వార్డు సభ్యులు, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు పాముసుగుల్ల రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఅందరు కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరు మండల కేంద్రం లో కలిసి గ్రామ అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగింది.

## యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఉపాధ్యాయులు



**ముద్ర, మోత్కూర్:** రక్తదానం మహాదానం అనడమే కాదు దాని ప్రాధాన్యతను గుర్తించి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయులని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి లక్ష్మీ నర సింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్త దానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలు నిలబడతాయని ప్రపంచంలో కృత్రిమంగా తయారు చేయలేనిది కేవలం మనిషి రక్తమేనని అన్నారు. రక్తదానం చేయడానికి యువకులు ఇంకా ముందుకు రావాలని కోరారు. సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘం గా గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, మండల విద్యాధికారి టి సత్యనారాయణ ఎస్ఐ కె సతీష్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహా సంఘ నాయకులు రాష్ట్ర బాధ్యులు ఎం.దామోదర్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వెంకటాచారి జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్ మోత్కూరు, ఆత్మకూరు మండలాల అధ్యక్ష కార్యదర్శులు దర్శనం వెంకన్న అన్నారం సత్తయ్య ఎలిమినేటి సోమయ్య దొడ్డి రవి,రెడ్ క్రాస్ సంస్థ మోత్కూరు శాఖ అధ్యక్షులు ఓసత్యనాథ్ ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి,అహ్మద్ ,చేతరాశి అంజయ్య చేపూరి అనిల్ గుండు ప్రసాద్ జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు భాస్కరాచారి, టాప్రా జిల్లా నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు యామగాని బుగ్గయ్య, ఆక్యుపంచర్ హీలర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి వనిత తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో సైబర్ జాగ్రత్తలు

**ముద్ర, సూర్యాపేట, సెప్టెంబర్ 3:** గణేష్ నవరాత్రుల సందర్భంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూచించారు. ఈ సందర్భంగా "వినాయకుడు మనకు నేర్పే పాఠాలు – సైబర్ విజ్ఞానం కలిగి ఉండండి" అనే సందేశంతో రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఫేక్ విరాళాల పేరుతో క్యూఆర్ కోడ్‌లు, నకిలీ లింకులు, సోషల్ మీడియా ఖాతాలు, ఓటీపీ, యూపీఐ మోసాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. పిన్, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు.

## మురికి కాలువ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి పట్టణంలోని 21వ వార్డు లో రూ.2.00 లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో మురికి కాలువ నిర్మాణ పనులకు చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.చంద్ర ప్రకాష్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ వంగేటి సుచరిత విజయ్ భాస్కర్ రెడ్డి, అధికారులు డీఈఈ, వార్డు ప్రజలు, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం

**ముద్ర, దేవరకొండ:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఎంపిడిఓ స్వర్ణలత, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భూతరాజు ప్రేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అన్ని గ్రామాల ఆఫీస్ బేరర్స్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, మహిళా సభ్యులు హాజరయ్యారు. మండల మహిళా సమాఖ్య యొక్క ఆడిట్ నివేదికను సమర్పించారు. మండల సమాఖ్య 2025-26 ఆర్థిక సంవత్సరం నందు రూ. ఒక లక్ష 47వేల 632 లాభాల్లో ఉందని మహిళా అధ్యక్షురాలు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ స్వర్ణలత, ఏపీఎం యాదయ్య, సిబిఐ మేనేజర్ భీముడు, టీజీబి ఫీల్డ్ ఆఫీసర్స్ అభిలాష్, రాజేష్, వెంకటేశ్వర్లు, సత్తయ్య, మదిన్, బాబు, భారతి, సరిత పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 04.09.2026
www.mudranews.in | @mudranews


**నారింజ**
వారాన్ని నారింజతో ప్రారంభించండి. ఇందులో విటమిన్ C సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని సాధారణ రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు తోడ్పడుతుంది. అల్పాహారం తర్వాత లేదా మధ్యాహ్నం సమయంలో నారింజను తీసుకోవచ్చు.



# నిర్లక్ష్య పాలనతో రైతుల కళ్లల్లో కన్నీళ్లు

**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి**

**మెదక్ లో వంటా వార్పు**

**రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరి**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, వ్యవసాయ, సాగునీటి రంగాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు.. వెయ్యి రోజులు పూర్తయినా రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలు కాలేదని విమర్శించారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మెదక్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద వంటవార్పు నిర్వహించారు. తెలంగాణ కోసం కేసీఆర్ 14 ఏళ్లపాటు పోరాడి, చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. యూరియా యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు చూపుతున్నా.. దుకాణాలకు వెళ్తే ఎరువు దొరకని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రతి రైతు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసి యాప్ ఉపయోగించడం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. యూరియా పంపిణీ ప్రక్రియను రైతులకు సులభతరం చేయాలని, యాప్ నిబంధనలను తొలగించి సాధారణంగా దుకాణాల్లోనే ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుబంధు కింద రూ.15 వేలు ఇవ్వాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, సాగునీటి రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ తరఫున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. సదస్సు అనంతరం రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అన్నం వడ్డించారు.

## మెదక్ టౌన్ పీఎస్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సాంకేతిక వ్యవస్థల అమలు తీరును పరిశీలించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ నుంచి స్టేషన్‌కు సంబంధించిన పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కెమెరాల రికార్డింగ్, స్టేషన్ పరిసరాలపై నిఘా తదితర అంశాలపై తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి, వాటికి సంబంధించిన కేసుల వివరాలను ఆరా తీశారు. ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్, జీరో ఎఫ్ఐఆర్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. సీఐలు సందీప్‌రెడ్డి, మహేష్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మెడికల్, నర్సింగ్ కాలేజీ, హాస్టల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**మంత్రి దామోదర్ ఆదేశం**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజీ, హాస్టల్ భవనాల నిర్మాణ పనుల్లో వేగం పెంచి ఏడాదిలోగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు మెదక్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, హాస్టల్ భవనాల నిర్మాణ పురోగతి, మెదక్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పనితీరుపై గురువారం సమీక్ష చేశారు. కోఠిలోని తెలంగాణ మెడికల్ సర్వీసెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) ఆఫీస్‌లో జరిగిన ఈ సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవిందర్ నాయక్, మెదక్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, మెదక జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. 156 కోట్ల రూపాయలతో చేపడుతున్న మెదక్ మెడికల్ కాలేజీ, హాస్టల్స్, నర్సింగ్ కాలేజీ భవనాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పనుల్లో వేగం పెంచాలని, ఏడాదిలోగా అన్ని భవనాలను స్టూడెంట్స్‌కు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో కాలేజీలు, హాస్టల్లు కొనసాగుతున్నాయని.. వాటిల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని హెల్త్ సెక్రటరీ, డీఎంఈని మంత్రి ఆదేశించారు. వెంటనే వెళ్లి మెదక్ మెడికల్, నర్సింగ్ కాలేజీలు, హాస్టల్ భవనాలను విజిట్ చేయాలని డీఎంఈని మంత్రి ఆదేశించారు. అవసరమైతే, అన్ని సౌకర్యాలు ఉన్న ఇతర భవనాలను అద్దెకు తీసుకుని, హాస్టళ్లను అక్కడికి మార్చాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం పాత భవనంలోనే మెదక్ జనరల్ హాస్పిటల్ కొనసాగుతోందని, త్వరలోనే కొత్త హాస్పిటల్ భవనాలను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ముద్ర ప్రతినిధి, మెదక్:** ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ నిధుల సహకారంతో మెదక్ పట్టణంలోని 6వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు ప్రారంభించారు. 6వ వార్డు కౌన్సిలర్ హరిత, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్, సంగ శ్రీకాంత్, సుభాష్ చంద్రబోస్, ముజమ్మిల్ పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం, వైద్య విద్యలో ఈఎస్ఐసీ సనత్‌నగర్ ప్రత్యేక గుర్తింపు

**అధునాతన చికిత్సలు, డిజిటల్ సేవల్లో ముందంజ**

**ఉత్తరాఖండ్ మీడియా ప్రతినిధుల బృందం సందర్శన**



**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** ప్రజారోగ్యం, వైద్య విద్య, అధునాతన చికిత్సలు, డిజిటల్ ఆరోగ్య సేవల్లో హైదరాబాద్‌లోని ఈఎస్ఐసీ సనత్‌నగర్ అత్యుత్తమ వైద్య కేంద్రంగా ఎదిగిందని అధికారులు తెలిపారు. ఒకే ప్రాంగణంలో వైద్య కళాశాల, 800 పడకల ఆసుపత్రి, 244 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండటం దీని ప్రత్యేకతగా పేర్కొన్నారు.ఉత్తరాఖండ్‌కు చెందిన 15 మంది మీడియా ప్రతినిధుల బృందం ఈఎస్ఐసీ సనత్‌నగర్ ప్రాంగణాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సంస్థ అందిస్తున్న వైద్య సేవలు, వైద్య విద్య, అధునాతన చికిత్సలు, సాంకేతిక ఆధారిత రోగి సేవలను వారు పరిశీలించారు. సనత్‌నగర్ ఈఎస్ఐసీ వైద్య కళాశాల, ఆసుపత్రి డీన్ డాక్టర్ ఎస్. సీతాలక్ష్మి ప్రతినిధులకు సంస్థ మౌలిక సదుపాయాలు, సేవలు, విజయాలను వివరించారు.1,044 పడకల వైద్య సదుపాయంసనత్‌నగర్ ప్రాంగణంలో మొత్తం 1,044 పడకలు, 159 ఐసీయూ పడకలు, 45 డయాలసిస్ పడకలు, 10 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, ఐదు అధునాతన ఓటీ సూట్లు ఉన్నాయని తెలిపారు. కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, ఆంకాలజీ, హెమటాలజీ తదితర విభాగాల్లో అధునాతన వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు.గత నాలుగేళ్లలో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వార్షిక ఓపీడీ రోగుల సంఖ్య 2022లో 6.93 లక్షల నుంచి 2025లో 9.80 లక్షలకు, శస్త్రచికిత్సలు 16,223 నుంచి 20,117కు పెరిగాయి. 2025లో ఆసుపత్రి పడకల వినియోగం 85.6 శాతంగా నమోదైంది.కిడ్నీ మార్పిడిలో ప్రత్యేక గుర్తింపునెఫ్రాలజీ, యూరాలజీ విభాగాల్లో మూత్రపిండాల మార్పిడి సేవలను అందిస్తున్న సనత్‌నగర్ ఈఎస్ఐసీ, ఏబీఓ-ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ మార్పిడితోపాటు సజీవ, మృతదాతల నుంచి అవయవ మార్పిడులు నిర్వహిస్తోంది. ఇప్పటివరకు 30 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించగా, 18 సజీవ దాతల మార్పిడులు ఉన్నాయి. 2025–26లో హీమోడయాలసిస్ ద్వారా 59,868 మంది బీమా రోగులు ప్రయోజనం పొందారు.16.7 లక్షలకు పైగా పరీక్షలుపాథాలజీ విభాగంలోని అధునాతన ప్రయోగశాలలో ఎనిమిది ప్రత్యేక విభాగాల్లో 162 రకాల పరీక్షలు, 90కి పైగా ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ, మాలిక్యులర్ మార్కర్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. 2025–26లో 16.7 లక్షలకు పైగా పరీక్షలు నిర్వహించారు.డిజిటల్ ఆరోగ్య సేవలకు ప్రాధాన్యంరోగులకు వేగవంతమైన సేవలు అందించేందుకు పీఏసీఎస్, ఈ-ఐసీయూ, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డ్యాష్‌బోర్డ్, ఆన్‌లైన్ శాంప్లింగ్ వంటి సాంకేతిక వ్యవస్థలను అమలు చేస్తున్నారు. ఇంటికే మందుల సరఫరా, ఇంటివద్ద నమూనాల సేకరణ, ఆన్‌లైన్ వైద్య సంప్రదింపులు, 5జీ ఆధారిత అంబులెన్స్ సేవలు వంటి రోగి కేంద్రిత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.వైద్య విద్యలోనూ విస్తృత అవకాశాలుసనత్‌నగర్ ఈఎస్ఐసీ వైద్య కళాశాలలో 150 ఎంబీబీఎస్, 106 ఎండీ/ఎంఎస్, 15 ఎం.సీహెచ్, 12 డీఆర్ఎన్‌బీ, ఇతర డీఎన్‌బీ, ఎఫ్ఎన్‌బీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అలైడ్ హెల్త్ సైన్సెస్‌లో 72 సీట్లు ఉన్నాయి.డాక్టర్ జయ కుందన్ గెడమ్, డాక్టర్ రత్నా గోసైన్, డాక్టర్ జి. లక్ష్మీ ప్రసాద్, డాక్టర్ జి. తిరుపతి తదితరులు ప్రతినిధులకు వివిధ వైద్య, విద్యా సదుపాయాలను వివరించారు. అనంతరం మీడియా బృందం ఆసుపత్రిలోని ప్రయోగశాలలు, అధునాతన రోగ నిర్ధారణ సదుపాయాలను పరిశీలించింది.తెలంగాణలోని ఈఎస్ఐసీ పరిధిలో 20.47 లక్షల మంది ఉద్యోగులు, 74.32 లక్షల మంది లబ్ధిదారులకు సేవలు అందుతున్నాయని అధికారులు తెలిపారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం, అధునాతన చికిత్సలు, వైద్య విద్య, డిజిటల్ సేవలను ఒకే వేదికగా అందిస్తున్న ఈఎస్ఐసీ సనత్‌నగర్ వైద్యరంగంలో ప్రత్యేక గుర్తింపు సాధిస్తోందని పేర్కొన్నారు.

## ఎన్‌సీఏఏ తరహాలో కాలేజియేట్ క్రీడా వ్యవస్థ

హైదరాబాద్, సెప్టెంబర్ 3: అమెరికాలోని ఎన్‌సీఏఏ నమూనాలో తెలంగాణలో సమగ్ర కాలేజియేట్ క్రీడా వ్యవస్థ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని క్రీడల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు.గచ్చిబౌలి క్రీడా సముదాయంలో అమెరికా కాన్సులేట్ జనరల్ సహకారంతో నిర్వహించిన సమావేశాల్లో ఎన్‌సీఏఏ మాజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కెవిన్ లెన్నన్ పాల్గొని క్రీడాకారుల అభివృద్ధి, స్కాలర్‌షిప్‌లు, పాలన తదితర అంశాలపై వివరించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం, అక్కడి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదిగేలా సమగ్ర వ్యవస్థ అవసరమని జయేష్ రంజన్ అన్నారు.2036 ఒలింపిక్స్ లక్ష్యంగా రాష్ట్ర క్రీడాకారుల అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తామని స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనిబాలా దేవి తెలిపారు. కార్యక్రమంలో సైనా నెహ్వాల్, సత్తి గీత తదితరులు పాల్గొన్నారు.

## మతం కంటే మిన్నగా చిన్నారి ఆనందం

**కృష్ణాష్టమి వేడుకల్లో గోపిక వేషంలో ముస్లిం చిన్నారి..!**



**సెయింట్ ఆంటోనీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో గోపికగా ముస్తాబైన చిన్నారి చూపరులను ఆకట్టుకుంది. గోపిక వేషం వేయాలన్న తన చిన్న కోరికను కుటుంబం గౌరవించడంతో.. ఈ దృశ్యం మత సామరస్యం, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది.పిల్లల ఆనందానికి మతాల హద్దులు లేవని చాటిన అందమైన దృశ్యం..!**

– ముద్ర, వికారాబాద్

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై క్షేత్రస్థాయి పరిశీలన



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) 2026లో భాగంగా నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ (ఎస్సీడీడీ) కార్యదర్శి, జిల్లా ఎస్ఐఆర్ అబ్జర్వర్ విజయేందిర బోయిఅధికారులను ఆదేశించారు.గురువారం సార్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తోకలసి ఎస్ఐర్ అబ్జర్వర్ విజయేందిర బోయి పరిశీలించారు. 2026లో భాగంగా నోటీసులు జారీ చేయడం, విచారణ (హీరింగ్) నిర్వహించే ప్రక్రియ 17.08.2026 నుండి 16.09.2026 వరకు కొనసాగనున్న నేపథ్యంలో జిల్లాలోని 94-భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం, భువనగిరి మండలం, అనంతారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 11, 12లను సందర్శించారు.ఈ సందర్భంగా అబ్సర్వర్ నోటీసులు అందుకున్న ఓటర్లతో నేరుగా మాట్లాడి, నోటీసులు జారీ చేయడానికి గల కారణాలు, విచారణ సమయంలో సమర్పించాల్సిన పత్రాలు, తదితర అంశాలపై వారికి సరైన సమాచారం అందిందా లేదా అని ఆరా తీశారు. ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం నోటీసుల పరిష్కారం, విచారణ ప్రక్రియలో నిమగ్నమైన బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు), బి ఎల్ ఓ సూపర్‌వైజర్లు, ఏ ఈ ఆర్ ఓ లు నిర్వహిస్తున్న పనితీరును ఆమె సమీక్షించారు. ప్రతి నోటీసును నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగించేలా, అనర్హత ఉన్న సందర్భాల్లో తగిన ఆధారాలతో నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలోరెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, తహసీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్,ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**ముద్ర, తుర్కపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని తుర్కపల్లి తహసీల్దార్ రవికుమార్ అన్నారు. మండలంలోని వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవీ అప్లయన్సెస్, యూత్ ఫర్ సేవా సంస్థల సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్సిల్ బాక్సులు, జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమణి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా నిలుస్తున్న జీవీ అప్లయన్సెస్, యూత్ ఫర్ సేవా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్న సహాయం కూడా విద్యార్థుల జీవితాల్లో పెద్ద మార్పుకు దోహదపడుతుందని అన్నారు.కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ అరవింద్, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు పెద్ది బిక్షమయ్య, టీఎస్‌పీఆర్టీయూ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, కార్యదర్శి భాశెట్టి విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది



**ముద్ర, తుర్కపల్లి:** ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం తుర్కపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 22ఏ నిబంధనను వెంటనే ఎత్తివేయాలని, రైతుబంధు, రైతుబీమా, ఆరు గ్యారంటీల హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ కారణంగా రైతులు, ఇళ్ల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నింపకపోవడంతో సాగునీటి కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. గంధమల్ల భూ నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించిన అనంతరం మాత్రమే భూములు తీసుకోవాలని, వీరారెడ్డిపల్లిలో ల్యాండ్ యాక్టివేషన్ జరగనందున ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, సర్పంచులు గుగులోతు బద్దు నాయక్, సీత రాజు, రాగుల లక్ష్మీ రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు ఏసబోయిన రాజయ్య, పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు హరినాయక్, గుంటి శ్రీశైలం, అనుముల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H. No. 7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg. No. TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555